# స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన కల్పించండి

(మొదటిపేజీ తరువాయి )

సకాలంలో చికిత్స అందిస్తే, ఎటువంటి ఇబ్బంది ఉండదని అధికారులు చెప్పారు. ఈ మేరకు స్క్రబ్ టైఫస్ వంటి వ్యాధి పట్ల ప్రజలు, గ్రామీణ ప్రాంతాల్లోని వారికి అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అధికారులు చూడాలన్నారు. ఏవైనా కీటకాలు కుట్టిన వెంటనే పరీక్షలు చేయించేలా చూడాలని... వ్యాధి తీవ్రత పెరగకముందే అవసరమైన చికిత్స అందించేలా వైద్యారోగ్య శాఖ సిద్దంగా ఉండాలని సీఎం సూచించారు. ఈ ఏడాదిలో చిత్తూరు, కాకినాడ జిల్లాల్లో కేసులు నమోదు అయ్యాయని అధికారులు చెప్పారు. చిన్న చిన్న కీటకాలు కుడితే మృత్యువాత పడే స్థాయికి పరిస్థితి రాకూడదని... పూర్తిస్థాయిలో అవగాహన పెంచడమే దీనికి సరైన మార్గమని ముఖ్యమంత్రి చెప్పారు.

# ధాన్యం కొనుగోలు సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్

- 1967 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్
- ఇప్పటి వరకు 11.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- కంట్రోల్ రూమ్ పర్యవేక్షించిన మంత్రి నాదెండ్ల మనోహర్







(మొదటిపేజీ తరువాయి )

**విజయవాడ, డిసెంబర్ 2 (లక్ష్యం ప్రతినిధి)** : ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 1,77,934 మంది రైతుల నుంచి 11,93,743 మెట్రిక్ టన్నుల ధాన్యం కూటమి ప్రభుత్వం కొనుగోలు చేసిందని, రైతుల బ్యాంకు ఖాతాల్లో ఇప్పటి వరకు రూ. 2,830 కోట్లు జమ చేసినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.రైతులు ధాన్యం విక్రయ ప్రక్రియలో ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు విజయవాడ కానూరు సివిల్ సప్లై భవన్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు.

**1967 టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ అందుబాటులోకి**

ధాన్యం కొనుగోలుకు సంబంధించిన ఏ సమస్యైనా వెంటనే తెలియజేయడానికి 1967 టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ నంబర్ సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు.రైతులు ధాన్యం రిజిస్ట్రేషన్ సమస్యలు టోకెన్ రావడంలో ఆలస్యం ఆర్ఎస్కే/ మిల్లుల్లో తూకం సమస్యలు, ఎఫ్‌టిఒ పెండింగ్, రవాణా లేదా గోనె సంచుల కొరత, ఏదైనా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు ఆగిపోవడం... తదితర సమస్యలపై 1967 కి కాల్ చేయవచ్చు అన్నారు.

**కాల్ చేసే ముందు రైతులు ఈ వివరాలు సిద్ధం చేసుకోవాలి:**

ఆధార్ నెంబర్, రిజిస్ట్రేషన్ నెంబర్,టోకెన్ నెంబర్, గ్రామం పేరు,ఆర్ఎస్కే వివరాలు

కంట్రోల్ రూమ్‌లో ఫిర్యాదును నమోదు చేసి సంబంధిత అధికారులకు పంపబడుతుంది. సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యేవరకు అధికారులు ఫాలోఅప్ చేస్తానని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై అధికారులు మండలాల వారీగా రైతులు, రైస్ మిల్లర్లు, ఆర్ఎస్కే నిర్వాహకులను ఫోన్ ద్వారా సంప్రదించి ధాన్యం కొనుగోలు సమస్యలను తెలుసుకుని తక్షణ సూచనలు అందిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డైరెక్టర్ ఆర్..గోవిందరావు ఐఏఎస్, సివిల్ సప్లై అడ్మిన్ మేనేజర్ జీ. శిరీష , కంట్రోల్ రూమ్ ఉద్యోగులు ఉన్నారు.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో ముగిసిన రెండు రోజుల ఎంపీపీ శిక్షణ





(మొదటిపేజీ తరువాయి )

సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, మాధవి రెడ్డి, ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ, ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ కుప్పం రాజశేఖర్, తేజస్విని, కనకమేడల వీరా వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. రెండో సెషన్లో వైసీపీ చేసే తప్పుడు ప్రచారాలు వాటిపై నాయకులు అప్రమత్తత అనే అంశంపై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి తిరునగరి జోత్స్న మండల స్థాయి నాయకులకు అవగాహన కల్పించారు. రెండు రోజుల నాయకత్వ శిక్షణ తరగతుల్లో మంత్రులు, మాజీ మంత్రులు, పొలిట్ బ్యూరో సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, జాతీయ అధికార ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు మాట్లాడుతూ శిక్షణకు విచ్చేసిన వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించి క్యాడర్ నుంచి లీడర్‌గా ఎదిగేందుకు అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ %-% అభివృద్ధి కార్యక్రమాలను అర్థం చేసుకుని ప్రజలకు వివరించి, నిరంతరం ప్రజల్లో ఉండి విశ్వసనీయతను ప్రతి కార్యకర్త పొందాలని కార్యకర్తలు, నాయకులు మరింత ఉత్సహంతో పని చేసి సుదీర్ఘ కాలం పార్టీ అధికారంలో కొనసాగేటట్లు చూడటమే ఈ శిక్షణ తరగతుల ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రతిపాటి పుల్లారావు



చిలకలూరిపేట డిసెంబర్ 2 లక్ష్యం న్యూస్

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రఖ్యాతి చెందిన సంస్థ విజేత సూపర్ మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మురకొండ జగన్మోహన్ రావు కుమారుని రిసెప్షన్ వేడుక, గుంటూరు పట్టణంలోని ది క్యాపిటల్ హొటల్ నందు జరుగుచుండగా, ఆవేడుకకు మాజీ మంత్రి శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరై మాజీ మంత్రిదేవినేని ఉమా మహేశ్వరరావు, శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు తో కలిసినూతన వధూవరులు సందీప్ చౌదరి – రాజ్యలక్ష్మి లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# వినియోగదారే విద్యుత్ ఉత్పత్తిదారు

(మొదటిపేజీ తరువాయి )

చేనేతలకు ప్రభుత్వం ప్రకటించిన 200 యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కూడా అమలు చేయాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీలో భాగంగా మూలధన రాయితీ, జీఎస్టీ మినహాయింపు సహా 9 అంశాలకు ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు.

**వెయ్యి ఈవీ బస్సుల కొనుగోలు**

రాష్ట్రంలోని రిజర్వాయర్ల వద్ద పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుల ఏర్పాటు చేసేందుకు ఉన్న అవకాశాలను జెన్‌కో ఇరిగేషన్ అధికారులతో కలిసి అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల వద్ద పీఎస్పీ ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకుంటే పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తి సాధ్యం అవుతుందని అన్నారు. ఐదేళ్లలో ఆర్టీసీ బస్సులను ఈవీలుగా మార్చాలని సీఎం సూచించారు. త్వరలోనే వెయ్యి ఈవీ బస్సుల్ని కొనుగోలు చేయాలన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థలు నాన్ టారిఫ్ ఆదాయం పై దృష్టి పెట్టాలని సీఎం సూచనలు చేశారు. థర్మల్ పవర్ స్టేషన్లలోని బూడిదను వివిధ అవసరాలకు సద్వినియోగం చేసుకునే అంశాన్ని పరిశీలించాలని, కాలుష్యానికి అడ్డుకట్ట వేసేందుకు ఐఐటీ బృందంతో అధ్యయనం చేయించాలన్నారు.



**గత పాలకుల నిర్ణయాలతో విద్యుత్ వ్యవస్థ విధ్వంసం**

గత పాలకులు విద్యుత్ వ్యవస్థను అస్తవ్యస్తంగా మార్చేశారని ముఖ్యమంత్రి సమీక్షలో ప్రస్తావించారు. పీపీఏల రద్దు నిర్ణయంతో రూ.9 వేల కోట్ల మేర భారం ప్రజలపై పడిందని పేర్కొన్నారు. విద్యుత్‌ను వినియోగించుకోకుండానే ఆయా విద్యుత్ కంపెనీలకు రూ.9 వేల కోట్ల ప్రజాధనాన్ని చెల్లించాల్సి వచ్చిందని అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఈ వ్యవస్థలను గాడిలో పెట్టామని తెలిపారు. విద్యుత్ వ్యవస్థల సమర్థ నిర్వహణ ద్వారా విద్యుత్ ఛార్జీలను



పెంచకుండానే ఆ భారాన్ని జీరో చేయగలిగామని సీఎం వివరించారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయటంతో పాటు దానికి రేటింగ్ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తిలో లోటు లేకుండా దీర్ఘకాలిక ప్రణాళికలు చేయాలని సూచించారు. విద్యుత్ రంగంలో నూతన ఆవిష్కరణల కోసం ప్రతీ ఏటా హ్యాకథాన్ నిర్వహించాలన్నారు. ఈ సమీక్షకు మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ కె.విజయానంద్, ట్రాన్స్ కో, జెన్కో, డిస్కమ్ సీఎండీలు హాజరయ్యారు.

# పేద కుటుంబాలకు భరోసాగా సీఎం రిలీఫ్ ఫండ్

(మొదటిపేజీ తరువాయి )సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా ఒక్కొక్క కుటుంబానికి లక్షలాదిరూపాయలు ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా మంజూరు చేస్తున్నారని చెప్పారు. ఒక్క ఆత్మకూరు నియోజకవర్గంలో తమ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు 565మందికి రూ.5.72కోట్లు మంజూరు చేసి ఆ కుటుంబాలకు అండగా నిలిచినట్లు చెప్పారు. పేదల సంక్షేమంతో పాటు ఆరోగ్య భద్రతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, కమిషనర్ గంగా ప్రసాద్, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

# నాడు సాగునీటి ప్రాజెక్టుల ధ్వంసం... నేడు ప్రగతి పథం

(మొదటిపేజీ తరువాయి )

వచ్చిన ఆరు నెలల్లోనే సాగునీటి రంగ ఎన్నికలు నిర్వహించాం. గత ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టులు, డ్యామ్‌లు, కాలువల మరమ్మతులు, రిపేయిర్లకు కూడా నిధులు కేటాయించలేదు. సాగునీరు సక్రమంగా పారక చివరి ఆయకట్టు నీరు అందలేదు. జగన్ పాలనలో ప్రతి నియోజకవర్గంలో 5 వేల ఎకరాల నుంచి 20 వేల ఎకరాల వరకు సాగు దిగుబడి తగ్గిపోయింది. వ్యవసాయం కుంటుపడి దిగుబడి తగ్గిపోయింది. రైతులు వలసబాట పట్టేలా జగన్ ప్రభుత్వం చేసింది.

**గత ప్రభుత్వంలో ప్రాజెక్టులన్ని ధ్వంసం:**

2014-19 మధ్య కాలంలో సాగునీటి ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేయాలనే సంకల్పంతో పనిచేస్తే... అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ రెడ్డి రివర్స్ టెండరింగ్ పేరుతో పనులను రద్దు చేశాడు. ఇసుక మాఫియాకు అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 42 మంది అమాయక ప్రజలు ప్రాణాలను బలిగొన్నాడు. జగన్ హయాంలో పులిచింతల, పించా డ్యామ్, తుంగభద్ర, గుండ్లకమ్మ ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోయాయి. అలాంటి ప్రాజెక్టులకు రక్షణ ఇవ్వాలని మొదటి 17 నెలల్లోనే ప్రాధాన్యత ఇస్తున్నాం. శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు రూ.200 కోట్లు, ధవళేశ్వరం ప్రాజక్ట్ మరమ్మతులకు రూ.150 కోట్లు విడుదల చేశాం. ఇతర డ్రెయిన్లు, రిజర్వాయర్ల రిపేర్లకు రూ.344 కోట్లతో పనులు చేశాం.

**గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి:**

గోదావరి పుష్కరాల కంటే ముందే 2027 జులై నాటికి పోలవరం పూర్తి చేయడమే లక్ష్యంగా చంద్రబాబు పనిచేస్తున్నారు. నిర్వాసితులకు ఒక్క ఏడాదిలోనే రూ.1900 కోట్లు అందజేశాం. 2026 నాటికి నిర్వాసితుల పునరావాస కాలనీల నిర్మాణం పూర్తి చేస్తాం. పోలవరం ఎడమ కాలువ పనులు రూ.1,350 కోట్లతో మొదలుపెట్టాం. ఇప్పటివరకు రూ.800 కోట్లు పనులు పూర్తయ్యాయి. పోలవరం ఎడమ కాలువ ద్వారా ఉత్తరాంధ్ర పరిశ్రమలకు 20 టీఎంసీలు, విశాఖ జిల్లాకు సాగునీటి అందిస్తాం. జగన్ హయాంలో పోలవరం ప్రాజెక్ట్ డయాఫ్రం వాల్ ధ్వంసం అయింది. 2020 లో ధ్వంసం అయితే 2022 వరకు జగన్ కు తెలియదు. పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేమని జగన్ చేతులేత్తేశాడు. ఉత్తరాంధ్రకు ఉపయోగపడే ప్రాజెక్టు పనులను నిర్వీర్యం చేశాడు. రాయలసీమకు జీవనాడి హంద్రీనీవా. జగన్ ఐదేళ్ల పాటు అప్పటివరకు జరుగుతున్న పనులను విస్తరణ పేరుతో రద్దు చేశాడు. కనీసం విద్యుత్ మోటర్లకు చెల్లించాల్సిన బిల్లులను కూడా జగన్ చెల్లించలేదు. రూ.3870 కోట్లుతో హంద్రీనీవా పనులు ఏడాదిలో చేసి చూపించి 738 కి.మీ. రాయలసీమలో కృష్ణా జలాలను పారించి రాయలసీమను రతనాల సీమగా చేస్తున్నాం. ఆనాడు శ్రీకృష్ణదేవరాయల పాలనలో ఇలాంటి జలకళ చూశాం. మళ్లీ చంద్రబాబు పాలనలో చూస్తున్నామని రాయలసీమ రైతులు, ప్రజలు అంటున్నారు. వెలిగొండ ప్రాజెక్టుపై ప్రతి ప్రభుత్వం మాట్లాడుతునే ఉంది కానీ చంద్రబాబు ప్రభుత్వం మాత్రమే చేతల్లో చేసి చూపిస్తుంది. మొదటి ఏడాదిలోనే 3 కి.మీ. లైనింగ్ పనులు చేశాం. 4.2 కి.మీ బ్యాలెన్స్ ఉంది. ప్రతి నెల 600 మీటర్ల లైనింగ్ పనులు చేస్తున్నాం. 2026 జూన్ నాటికి పూర్తిచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఏ పనిచేయకుండానే వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేసి జగన్ నవ్వులపాలయ్యాడు. రూ.456 కోట్లతో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాం. నిర్వాసితులకు రూ.900 కోట్లు ఇవ్వాల్సి ఉంటే జగన్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. రూ.2,352 కోట్ల నిధులు కేటాయించి లిఫ్ట్ ప్రాజెక్టులకు మరమ్మతులు పర్యవేక్షణకు ఖర్చు చేస్తున్నాం. ఉత్తరాంధ్రలో వంశధార తోటపల్లి, హిరమండలం వంటి అనేక ప్రాజెక్టులను జగన్ నిర్వీర్యం అయ్యాయి. రూ.2000 వేల కోట్లతో రెండేళ్లలో ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల నిర్మాణానికి చర్యలు తీసుకున్నాం.

**కృష్ణా జలాలపై చర్చకు కారణమే జగన్:**

కృష్ణా జలాల పంపిణీపై జగన్ లేఖ చూస్తే దొంగే దొంగ దొంగ అన్నట్టు ఉంది. కృష్ణా నదీజలాలపై సమీక్ష చేసే అధికారం ఇచ్చిందే జగన్. తన అసమర్థత కారణంగా నేడు కృష్ణా జలాలపై చర్చ చేయాల్సి వస్తుంది. కృష్ణా జలాల్లో 512 టీఎంసీలు సాధించిన ఘనత చంద్రబాబుది. 2020 అక్టోబర్ లో జరిగిన అపెక్స్ కౌన్సిల్ భేటీలో కేసీఆర్ కొత్త ప్రతిపాదన తీసుకొస్తే జగన్ మౌనంగా ఉన్నాడే కానీ అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. నేడు కూటమి ప్రభుత్వం కృష్ణా జలాలపై బలమైన వాదన వినిపిస్తోంది.

**ఆధారాలు లేవు కాబట్టే కేసుల విత్ డ్రా:**

ప్రతి జిల్లాలో జగన్ కు ఆస్తులు ఉన్నాయి. తండ్రి పదవిని అడ్డంపెట్టుకొని జగన్ లూటీ చేశాడు. లక్ష కోట్లు సంపాదించాడు. రూ.43 వేల కోట్ల అక్రమ ఆస్తులపై జైలుకు వెళ్లాడు. ఆ డబ్బులతో రాజకీయాల్లోకి వచ్చాడు. చంద్రబాబు రాజకీయ ప్రస్థానం అదికాదు. కడిగిన ఆణిముత్యం చంద్రబాబు. కావాలనే చంద్రబాబుపై బురద జల్లుతున్నారు. ప్రభుత్వం మద్యం అమ్ముతుందని చెప్పి తన గుప్పిట్లో పెట్టుకొని రూ.వేల కోట్లు మద్యం కుంభకోణం చేశాడు. ఉచిత ఇసుక విధానం ప్రభుత్వం వద్ద ఉన్నదాన్ని ప్రైవేట్ కు అప్పగించాడు, ప్రైవేట్ పరంగా అమ్మాల్సిన మద్యం ప్రభుత్వంలోకి తీసుకొని కోట్లు కొల్లగొట్టాడు. చంద్రబాబుపై ఉన్నవన్ని ఆధారాలు లేని కేసులు, అందుకే కోర్టులు కొట్టేస్తున్నాయి.

# స్నేహపూర్వక పెట్టుబడులకు ఏపీ సరైన గమ్యస్థానం

(మొదటిపేజీ తరువాయి )

ని త్వరలో తీసుకు రానున్నామని, ఈ క్రమంలో సినిమా రంగ అభివృద్ధికి పెట్టుబడులు పెట్టి సహకరించాలని కోరారు.రెండో రోజు సమ్మిట్ లో భాగంగా కూ, బుక్ మై షో ప్రతినిధులు అనిల్ మఖిజా, చిరాగ్ సరైయా, 91 ఫిల్మ్ స్టూడియోస్ వ్యవస్థాపకులు నవీన్ చంద్ర, గగన్ విహార్ స్పేస్ సిటీ మరియు స్పేస్ ఎగ్జిబిషన్ ఫౌండర్ శ్రీకాంత్ కోడెబోయిన, యూఎస్ఏ కు చెందిన బ్లూ ఐ సాఫ్ట్ కార్ప్ మరియు బీఈఎస్ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులతో, డెల్లా రిసార్ట్స్, డెల్లా అడ్వెంచర్ పార్క్ (ఎంఓయూ భాగస్వామి) ఫౌండర్ జిమ్మి మిస్త్రీ, ఐలైన్ స్టూడియోస్ డైరెక్టర్ డి. రాకేష్ లతో మంత్రి కందుల దుర్గేష్, ఎండీ ఆమ్రపాలి కాట ప్రత్యేకంగా భేటీ అయి చర్చించారు. అదే విధంగా సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రవి కొట్టార్కర్ సినిమా రంగానికి సంబంధించిన పలు ప్రతిపాదనలు మంత్రి దుర్గేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఇరువురూ సుదీర్ఘంగా సినిమా రంగం అభివృద్ధిపై చర్చించారు.అనంతరం త్వరలోనే విజయవాడ వచ్చి కలుస్తామని తెలుపగా మంత్రి దుర్గేష్ ఆయనను ఆహ్వానించారు. రెండు రోజుల సమ్మిట్ లో పలువురు ప్రతినిధులు ఏపీలో స్టూడియోల నిర్మాణం చేపట్టాలని ఆసక్తి చూపారని, ప్రత్యేకించి వైజాగ్ లో డిజిటల్ స్టూడియో ల ఏర్పాటుకు యోచిస్తున్నట్లు తెలిపారని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్ సినిమా రంగ ఇండస్ట్రీ అభివృద్ధి చెందుతుందని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. రెండు రోజుల ముంబయి పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకున్న మంత్రి కందుల దుర్గేష్ ఏపీకి బయలుదేరారు.

# భారతీయ జనతా పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడిగా పల్లపు శివయ్య నియామకం



**చిలకలూరిపేట డిసెంబర్ 2 లక్ష్యం న్యూస్** :రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సూచనల మేరకు, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు రొ%శీ%గోల గోపి శ్రీనివాస్ ఆదేశానుసరం పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరు శశి కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన పల్నాడు జిల్లా ఓబీసీ అధ్యక్షుడిగా పల్లపు శివయ్య కు నరసరావుపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఏలూరి శశి కుమార్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి ముందుండి నడిపించి పార్టీ బలోపేతానికి చిలకలూరిపేట భారతీయ జనతా పార్టీ నాయకులు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు నూతనంగా పదవి అందుకున్న పల్లపు శివయ్య పార్టీకి సేవ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వల్లెపు కృపారావు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కామినేని హనుమంతరావు,చిలకలూరిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సింగిరేసు పోలయ్య, మీడియా ఇంచార్జ్ రావికింది రామకృష్ణ, పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ సుభాని, కోట చంద్ర, బైరా హనుమంతరావు అంజన రెడ్డి నరసరావుపేట రూరల్ మండల ప్రెసిడెంట్ పొందుగల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులకు వెంటనే న్యాయం చేయాలి.

## :- పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ.

**పెదకాకాని, డిసెంబర్ 2. లక్ష్యం న్యూస్:-** డిసెంబర్ మూడో తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం నుండి ధర్నా చౌక్ వరకు జరిగే అగ్రిగోల్డ్ బాధితుల “ఆవేదన యాత్ర” మరియు ధర్నా చౌక్ లో జరిగే “ఆవేదన దీక్షలలో” అగ్రిగోల్డ్ బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు , ఈ సందర్భంగా కేతినేని అగస్టీన్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాల నుండి అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో,అగ్రిగోల్డ్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరావు సారధ్యంలో అనేక శాంతియుత పోరాటాలు జరపడం వలన మరణించిన 142 మంది బాధిత కుటుంబాలకు 5 లక్షల రూపాయలు చొప్పున గత టిడిపి ప్రభుత్వం హయాంలో చంద్రబాబు నాయుడు ఎక్స్గ్రేషియా చెల్లించారన్నారు,250 కోట్ల రూపాయలు కార్పస్ పండుగ ఇచ్చారని, 10,000, మరియు 20,000 లోపు వారికి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి 906 కోట్ల రూపాయలు బాధితులకు ఇచ్చి మిగిలిన వారికి మొండి చేయి చూపించారని ఆవేదన వ్యక్తం చేశారు.చివరి భాధితునికి చివరి పైసా వచ్చేవరకు బాధితులకు అండగా సిపిఐ పార్టీ ఉంటుందని, కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అగ్రిగోల్డ్ బాధితులకు అగ్రిగోల్డ్ ఆస్తులు అమ్మి వెంటనే న్యాయం చేసి, ఇచ్చిన హామీలు నిలబెట్టుకోని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాల్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పుప్పాలసత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అగ్రిగోల్డ్ ఆస్తులు వెంటనే అమ్మి బాధితులకు




సత్వర న్యాయం చేయాలని, అగ్రి గోల్డ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టును విజయవాడ కేంద్రంగా ఏర్పాటు చేయాలని, సమర్థత, నమ్మకం కలిగిన ఉత్తమ అధికారుల బృందంతో ప్రత్యేక సిట్ ను ఏర్పాటు చేయాలని, కాల పరిమితి విధించాలని, సమస్య పరిష్కారం అయ్యేవరకు ట్రాన్స్ఫర్స్ లేకుండా తగినంత మంది అధికారులను సిఐడి కి కేటాయించాలని, కంపెనీ ఆస్తుల మ్యుటేషన్ను తగినంత వేగంగా పూర్తి చేసి, ఆస్తులు అమ్మకాన్ని వేగవంతం చేయాలని, కోర్టు పర్యవేక్షణలో ప్రముఖ కంపెనీల ద్వారా ఆక్షన్ నిర్వహించాలని, 2015 ముందు రిజిస్టర్ చేయించుకున్న ఇళ్ల స్థలాలను, అపార్ట్మెంట్ ప్లాట్లను అటాచ్ మెంట్ ల నుండి తొలగించి ఆయా యజమానులకు అందించాలని, కంపెనీ యాజమాన్యం వారి కుటుంబ సభ్యుల పేర్లతో దాచిన బినామీ ఆస్తులన్నిటిని స్వాధీనం చేసుకుని వెంటనే అబ్సల్యూట్ చేయించాలని, ఈ కాలంలో మరణించిన అర్హత కలిగిన బాధిత కుటుంబాలకు ఎక్స్గ్రేషియా ఇప్పించాలని , మరొక బాధితుని మరణం జరక్కుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో సొలస వెంకటేశ్వరరావు, రామిశెట్టి శ్రీనివాసరావు,షేక్ గాలి, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలి

**గుంటూరు, డిసెంబరు 2(లక్ష్యం న్యూస్ )** : రెవెన్యూ సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో రెవెన్యూ అంశాలు పట్ల అందిన ఆర్జీలపై నియోజక వర్గం స్థాయిలో రెవెన్యూ నోడల్ అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందిన ప్రతీ ఆర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య పట్ల పూర్తి అవగాహన పొందాలన్నారు. పి.జి.ఆర్.ఎస్ నామమాత్రంగా నిర్వహించటం లేదని ప్రతి ఒక్కరూ గ్రహించాలని స్పష్టం చేశారు. ఎస్.ఎల్.ఏ కాల పరిధి దాటకుండా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. అర్జీదారునితో మాట్లాడి సమస్య పరిష్కారంకు



చర్యలు తీసుకోవాలని తద్వారా మరల సమస్య వచ్చే అవకాశం ఉండదని తెలిపారు. ముందస్తుగా అర్జీదారులకు నోటీస్ జారీ చేసి ప్రక్రియను నిబంధనలు మేరకు చేపట్టాలని అన్నారు. తహసిల్దార్ లు సోమవారం అందుకున్న అర్జీల పట్ల శుక్రవారం నాటికి స్పష్టమైన సమాచారం కలిగి ఉండాలని చెప్పారు. రెవెన్యూ సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.బియ్యం కార్డు వంటి సేవా పరమైన అంశాలు వచ్చేటపుడు నేరుగా దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు సహకరించాలని సూచించారు. బియ్యం కార్డుకు వచ్చే దరఖాస్తులు పౌర సరఫరాల శాఖ పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మి కుమారి, శ్రీనివాస్, కలెక్టర్ కార్యాలయ విభాగాల పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లి లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**మంగళగిరి డిసెంబర్ 02 ( లక్ష్యం న్యూస్)** తాడేపల్లి పట్టణం లో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు స్వయంగా భాదితుల ఇంటికి వెళ్ళి పంపిణీ చేశారు.8వ వార్డు కి చెందిన జక్కల ప్రమీల కి మంజూరైనా రూ.42,646 లు, 14 వ వార్డులో గజ్జర్ల పూడి సదానందం కి రూ. 30121 లు, 15 వ వార్డులో గద్దం వెంకటేశ్వర్లు కు రూ. 25,450 లు, షేక్ షహీనా కు రూ. 20,541 ల విలువైన ముఖ్యమంత్రి సహాయ



నిధి చెక్కులను అందజేశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిబోయిన భాస్కర్,రాష్ట్ర అటవీశాఖ డైరెక్టర్ గుద్దంటి నాగేశ్వరరావు, కొ్రం ఎాటి రవణ,బుదాలరవికుమార్,బెజ్జంబాబురావు ,నరసింహారావు,బెజ్జం రామకృష్ణ ,వల్లబాపురం పీటర్ పాల్ ,బెజ్జంకుమార్, అక్కల చెన్నయ్య, సువర్ణ రాజ,అశోక్,తాడిబోయిన గోపి, తురక దుర్గారావు,దారానాని, ఎస్ కే బాజీ, షేక్ అమీర్ ,షేక్ మస్తాన్ వలి,బి శ్రీనివాస్ రెడ్డి,సింకా,శ్రీనివాసరావు, భాగ్యలక్ష్మి,కళ్యాణి,మాలపాటి బాబూరావు,చిన్నం సంతోష్ కుమార్, మేకల శివశంకర్,కొర్రపాటి అశోక్,సైదులు,మొలక ఓబులేశ్వరరావు,గుడే రవి,కంచర్ల సుబ్బారావు,వీర్ల వినయ్ తదితరులు ఈ చెక్కులను అందజేసిన వారిలో ఉన్నారు

## అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు

# పోషకాహార చిక్కిలు పంపిణీ

### - కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ గణబాబు

**విశాఖపట్నం డిసెంబర్ 02.(లక్ష్యం న్యూస్)** ఉదయం పోషకాహార కార్యక్రమం లో భాగంగా 56%ఋతీం% ఆర్పీ పేట జీ.వీ.ఎం.సీ స్కూల్ , మరియు 57వార్డ్,సుభాష్ నగర్ ఎలిమెంటరీ స్కూల్ లో చిరుధాన్యాలతో కూడిన పోషకాహార చెక్కిలు, ( మిల్లెట్ బార్ లు) శనగలు విద్యార్థులకు అందజేసే కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ గణబాబు ప్రారంభించారుకార్యక్రమం యొక్క లక్ష్యం: ఉదయాన్నే పిల్లల ఆకలిని తీర్చడం మరియు తరగతులు ప్రారంభమయ్యే ముందు పోషకాహారాన్ని అందించడం. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చు పిల్లలో చాలామంది ఉదయం అల్పాహారం తినకుండా రావడంను గుర్తించిన అక్షయ పాత్ర ఫౌండేషన్ ప్రతినిధులు ఉదయం పోషకాహార కార్యక్రమం ను వారంలో 3 రోజులు అందించుటకు ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమము ద్వారా బలవర్ధకమైన చిరు ధాన్యములతో తయారు చేయబడిన చిక్కి, వేయించిన వేరుశెనగలు, వేయించిన స్నాక్స్ మరియు ప్రోటీన్ బార్ వంటివి అందిచడం జరుగుతుంది. పిల్లలు పాఠశాలకు చేరుకున్న తర్వాత, పాఠశాల ఉదయం అసెంబ్లీ తర్వాత ఉదయం వడ్డించడం ( మంగళవారం , గురువారం మరియు శనివారం ) జరుగుతుంది . ఈ కార్యక్రమము డిసెంబర్ 2025 నుంచి మార్చ్ 2026 వరకు దాతల సహకారంతో నిర్వహించడం జరుగుతుంది. దీని ఫలితములు ఆధారంగా వచ్చే సంవత్సరం వారంలో 6 రోజులు ఇచ్చే ప్రయత్నం చేస్తామన్నారు.అక్షయ పాత్ర ఫౌండేషన్ 25 సంవత్సరముల క్రితం బెంగళూరు మహానగరంలో కేవలం




1500 మందికి ప్రారంభించి ఈ నాటికి మధ్యాహ్న భోజనాన్ని దేశం లో 78 వంటశాలల ద్వారా 23 లక్షల మందికి పంపించడం జరుగుతుంది. విశాఖపట్నంలో, 2008లో కేవలం 7 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 5,440 మంది పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని అందించడం ద్వారా కార్యక్రమం ప్రారంభమైంది. రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల మద్దతుతో, ఇది ఇప్పుడు 314 పాఠశాలల్లో 49,000 మంది పిల్లలకు అందించే రెండు వంటశాలలకు విస్తరించింది. రేపటినుంచి విశాఖపట్నం జిల్లాలో విశాఖపట్నం అర్బన్ , ఆనందపురం , భీమునిపట్నం , గాజువాకలో 23 స్కూల్స్ , పెదగంట్యాడ 5 స్కూల్స్ మరియు చిన్న గదిలి మండలంలో 5 స్కూల్స్ కు మొత్తం 49000 వేల మంది ఈ కార్యక్రమము ద్వారా లబ్ది చేకూరుతుందిలి. ఈ కార్యక్రమమునకు ప్రధాన ఉపాధ్యాయులు , అధ్యాపకులు మరియు విద్యాశాఖ అధికారులు సహాయ సహకారములు అందించి



విజయవంతం చేయగలరు అని కోరారుఈ కార్యక్రమం లొ అక్షయ పాత్ర ఫౌండేషన్ ,విశాఖపట్నం రీజినల్ ప్రెసిడెంట్ డా. నిష్కించన భక్త దాస, 56 వార్డ్ కార్పొరేటర్ శరగడం రాజశేఖర్ , 57 వార్డ్ కార్పొరేటర్ మురువాణి, ఎమ్మీఓ- దివాకర ,కార్తిక్ (54వ వార్డు టిడిపి అధ్యక్షులు) ,పెంటకోట గిరి రాజు (కో కష్టర్) మరియు ముఖ్య కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆటా పాటలతో...

## చిన్నారుల వికాసానికి బాటలు వేయాలి



**గుంటూరు, డిసెంబరు 2( లక్ష్యం న్యూస్)**
ఆటా పాటలతో చిన్నారుల వికాసానికి బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. గుంటూరు నగరంలోని వాసవినగర్ మోడల్ ఫౌండేషన్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫౌండేషన్ స్కూల్ లో నడుస్తున్న అంగన్వాడీ కేంద్రంతో సహా ఐదవ తరగతి వరకు ఉన్న అన్ని తరగతులను పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులను పరిశీలించారు. వారి ఎత్తు, బరువులను స్వయంగా పరిశీలించారు. ఆటా పాటలతో, బోధన పరికరాలతో చిన్నారులకు బోధించే విధానాన్ని తనిఖీ చేసి ప్రతి రోజు ఆహ్లాదకర వాతావరణంలో చిన్నారుల మానసిక వికాసానికి తోడ్పడే విధంగా ఉండాలన్నారు. ఫౌండేషన్ స్థాయిలోనే నైతిక విలువలతో కూడిన ఉన్నత ఆలోచనలకు శ్రీకారం చుట్టాలని సూచించారు. ఏ ఒక్క చిన్నారి తక్కువ బరువు, ఎత్తు కలిగి ఉండరాదని, పౌష్టిక ఆహారం అందించడం, నిర్దేశిత ప్రమాణాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేయడం జరగాలని ఆదేశించారు. ఒకటి నుండి ఐదవ తరగతి వరకు ఉన్న అన్ని తరగతులను పరిశీలించారు. విద్యార్థులకు కొన్ని ప్రశ్నలు వేసి విద్యా ప్రమాణాలు తనిఖీ చేశారు. విద్యార్థులకు నిర్వహించే పరీక్షల విధానాన్ని పరిశీలించారు. తానే ఉపాధ్యాయునిగా మారి మూడవ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఉత్తమ బోధనకు ఉపాధ్యాయులు కట్టుబడి ఉండాలని చెప్పారు. ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని, సమాజం నడవడికను తీర్చిదిద్దుటకు, మార్గదర్శకం ఇచ్చుటకు ఒక సాధనం అన్నారు. గుణాత్మక విద్యను అందించాలని సూచించారు. చిన్నారులకు తయారు చేస్తున్న ఆహారాన్ని తనిఖీ చేశారు. మెనూ పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. మరుగుదొడ్ల నిర్వహణ, పాఠశాల పరిశుభ్రతలో రాజీ పడరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి సి.వి. రేణుక, ఉప విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర రావు, తహసిల్దార్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కేసులపై కలెక్టరేట్ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి: కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల నవంబర్ 02(లక్ష్యం న్యూస్)**
కోర్టు కేసులపై కలెక్టరేట్ సిబ్బంది మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. కలెక్టర్ కార్యాలయం సిబ్బందితో మంగళవారం ఆయన స్థానిక న్యూ విసి హాల్ లో సమావేశమయ్యారు. కేసులను నిశితంగా పరిశీలించిన తదుపరి వాటికి దస్త్రాలను సిద్ధం చేయాలని కలెక్టర్ చెప్పారు. భూ సేకరణకు సంబంధించిన కోర్టు కేసులలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టరేట్ సెక్షన్స్ లో పనిచేస్తున్న వారంతా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను అధ్యయనం చేయాలి, అవగాహన పొందాలని ఆయన పలు సూచనలు చేశారు. సమస్యలు ఉత్పన్నం గాకుండా దస్త్రాలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, వెబ్ ల్యాండ్ ఇడియం కుమార్ రాజన్, తదితరులు పాల్గొన్నారు.

# తూర్పులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



గుంటూరు **డిసెంబర్ 2 (లక్ష్యం న్యూస్)** నగర సమగ్ర అభివృద్ధి అజెండాగా పయనిస్తున్నట్లు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర ,ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, డిప్యూటీ మేయర్ సజల ప్రకటించారు. మంగళవారం తూర్పు పరిధిలోని వెంగళరావు నగర్, సంజీవనగర్ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు పచ్చ జెండా ఊపారు. ఈ సందర్భంగా మేయర్ ,ఎమ్మెల్యే, డిప్యూటీ మేయర్ మాట్లాడారు. తూర్పు తో పాటు నగరంలోని అన్ని డివిజన్లో మౌలిక సదుపాయాల కల్పనకు కుటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని ప్రకటించారు. మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం ప్రజా సమస్యల పట్ల, పరిష్కారం పట్ల ప్రత్యేకంగా చొరువ తీసుకొని, కృషి సాగిస్తున్నట్లు వెల్లడించారు. గత వైసిపి హాయంలో అధ్వానంగా ఉన్న రోడ్లు, కాలువలను తమ కుటమి ప్రభుత్వం మరమ్మతులు చేసి అందుబాటులోకి తెచ్చింది. అన్నారు. అలాగే నూతనంగా పలు సిసి రోడ్లను, కాలవలను, కల్వర్టులను పెద్ద ఎత్తున నిర్మిస్తున్నామని ప్రకటించారు. ప్రజలకు మౌలిక సదుపాయాలను అందుబాటులోకి కల్పిస్తున్న ఘనత ,కూటమి ప్రభుత్వాన్దేనని మేయర్ రవీంద్ర ,ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, డిప్యూటీ మేయర్ సజాల ప్రకటించారు. అంతకుముందు పలు సిసి రోడ్లు ,డ్రైవింగ్ లకు శంకుస్థాపన చేశారు.

# గంజాయి సేవిస్తున్న ఏడుగురు యువకుల అరెస్ట్



**గుంటూరు డిసెంబర్ 2 (లక్ష్యం న్యూస్).**నగరంలోని మిర్చి యార్డ్ సమీపంలో గంజాయి సేవిస్తున్న ఏడుగురు యువకులను నల్లబడు పోలీసులు అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు .వారి నుండి 20 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా నల్లపాడు సీఐ వంశీధర్ మీడియా ప్రకటన జారీ చేశారు .మిర్చి యార్డ్ సమీపంలో ఏడుగురు యువకులను అరెస్టు చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరికి గంజాయి అమ్మిన ముప్పిరి సుబ్బారావు,యాకోను అనే ఇరువురు నిందితులు పరారీలో ఉన్నారన్నారు. త్వరలోనే వారిని అరెస్టు చేస్తామని సీఐ తెలిపారు.మాదక ద్రవ్యాలు, మత్తుమందుల నియంత్రణ దిశగా పనిచేస్తున్నప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఆదేశాల మేరకు, తమకు రాబడిన సమాచారం మేరకు ఈ అరెస్టు నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై ,మంచి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సీఐ వంశీధర్ పిలుపునిచ్చారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక
బుధవారం 3-12-2025

# చినుకు పడితే చిత్తడే...!



**కొండేపి డిసెంబర్ 2 (లక్ష్యం న్యూస్)** కొద్దిపాటి చిరుజల్లులకే చిధ్రమవుతున్న సింగరాయకొండ ప్రధాన రోడ్ల కూడళ్ళు వాహనదారులకు చుక్కలు చూపెడుతున్నాయి. ద్విత్వ తుఫాను ప్రభావం పెద్దగా లేకపోయినా కొండేపి నియోజకవర్గంలో తీర ప్రాంతం లో కొద్దిమేర జల్లులు కురిచాయి. ఈ కొద్దిపాటి జల్లులకే సింగరాయకొండ బొమ్మల సెంటర్, సాయిబాబా గుడి సెంటర్, కందుకూరు రోడ్డు సెంటర్, ఇతర ప్రాంతాలలో రోడ్డు కొట్టుకుపోయి రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. కొద్ది మాసాల క్రితమే ఇదే రోడ్డులకు ప్యాచ్ వర్క్ లు చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. రోడ్డుపై వేసిన ప్యాచ్ వర్క్ లు చిరుజల్లులకె చిధ్రమై పోవటంతో ఇదెక్కడ చోద్యం అంటూ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. సదరు గుత్తేదారుడు ప్యాచ్ వర్క్ లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం వలననే ఈరోడ్లకు ఇటువంటి దుస్థితి ఏర్పడిందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులు ప్యాచ్ వర్క్ చేసిన గుత్తేదారునికి మరలా మరమ్మతులు చేయాలని ఆదేశాలు ఇవ్వాలంటూ పలువురు అభిప్రాయపడుతున్నారు.

## సుమారు రూ.40 లక్షల వ్యయం తో

# సామాజిక భవనం,రోడ్లు కాలువలు నిర్మాణం

### 5 వ వార్డులో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన కార్పొరేటర్ మొల్లి హేమలత

**మధురవాడ లక్ష్యం న్యూస్ డిసెంబర్ 02** జీవీఎంసీ పరిధిలోని 5వ వార్డులో సుమారు ?40 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంగళవారం కార్పొరేటర్ మొల్లి హేమలత భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.వార్డులోని ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే లక్ష్యంతో ఈపనులను చేపట్టినట్లు ఆమె తెలిపారు.ఈ అభివృద్ధి పనులలో భాగంగా పరదేశిపాలెంలో సామాజిక భవనం,రోడ్లు, కాలువల నిర్మాణాలు చేపట్టనున్నారు.అదేవిధంగా మారికవలసలో కూడా రోడ్లు మరియు కాలువల నిర్మాణ పనులు జరగనున్నాయి.ఈ సందర్భంగా కార్పొరేటర్ మొల్లి హేమలత మాట్లాడుతూ..వార్డులో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, ఇందులో భాగంగానే ఈ రూ.40 లక్షల వ్యయం తో కూడిన నిర్మాణాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో





రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు,ఈగల రవికుమార్, ఏఈ తిరుమలరావు, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, స్థానిక నాయకులు ముచ్చి రామనాయుడు, దేవర శివ, కొండపు రాజు, మాన్యాల సురేష్, బోర తాతారావు, బోర అప్పల సూరిబాబు రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వెంకటరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, వనము రాజు, బోర సురేష్, సత్యాల కృష్ణ, సచివాలయ కార్యదర్శులు, స్థానిక మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలలో

# శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

### - వసతిగృహాలలో విద్యార్థుల రక్షణ, సంరక్షణకు అధిక ప్రాధాన్యత
### - జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి ,డిసెంబర్ 02( లక్ష్యం న్యూస్)** జిల్లాలో పదవతరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అదికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం నుండి గిరిజన, సాంఘిక సంక్షేమ, బి.సి.సంక్షేమ, కెజిబివి, విద్యాశాఖ అధికారులు మరియు వసతిగృహాల సంక్షేమ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో వసతిగృహాలలో విద్యార్థుల హాజరు, పరీక్షల ముందస్తు ప్రణాళిక, మౌలిక సదుపాయాలు, విద్యాప్రమాణాల మెరుగు పరచుటకు తీసుకోవలసిన చర్యలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని వసతిగృహాలలో ఉంటున్న విద్యార్థులు అందరూ పది,ఇంటర్ పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యేలా చదివించాలన్నారు. శత శాతం ఉత్తీర్ణత సాధించుటకు




మ్పొదటి ప్రయత్నంలోనే ఉత్తీర్ణులు అయ్యేలా సాధన చేయించాలని సూచించారు. పబ్లిక్ పరీక్షలు ముగిసేవరకు విద్యార్థులు అందరూ వసతిగృహలలోనే ఉండాలని, పరీక్షలకు సన్నద్ధం కావాలని, పరీక్షలు పూర్తయిన పిదప మాత్రమే ఇంటికి పంపించాలన్నారు. విద్యార్థుల రక్షణ, సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, వసతిగృహం నుండి పాఠశాలలకు వెళ్లు విద్యార్థులు పాఠశాలకు క్షేమంగా వెళ్లిన విషయం ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని, నిత్యం పర్యవేక్షణ చేసుకోవాలని తెలిపారు. బాలికల హాస్టలులోనికి సిబ్బంది తప్ప ఇతరులకు ప్రవేశం అనుమతించకూడదన్నారు. విద్యార్థులకు రక్షిత మంచినీరు, నాణ్యమైన బోజనం, నిరంతర వైద్యపరీక్షలు అందించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శద్ధ తీసుకొని సబ్జెక్టుల వారీగా ప్రత్యేక శిక్షణ అందించాలన్నారు. ప్రతి రోజు చదవటం వ్రాయటం తర్ఫీదు చేయాలని, మోడల్ పేపర్లతో పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి తప్పని సరిగా పరీక్షలకు హాజరు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వసతిగృహాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షంనీరు,మురుగునీరు నిల్వలేకుండా చూడాలని, తుప్పలు లేకుండా శుభ్రంచేయాలని, కుక్కలు లోనికి రాకుండా చర్యలుతీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు షెడ్యూలు ప్రకారం వైద్యపరీక్షలు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా బి.సి.వెల్ఫేర్ అదికారి కె.శ్రీదేవి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జి.మంగవేణి, జిల్లా సాంఘిక సంక్షేమ అదికారి బి.రామనాథం, ఎస్ఎస్ ఎపిసి పి. అప్పారావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి వినోద్ బాబు, ఇతర అధికారులు హాజరు అయ్యారు

## వెలిగల్లు ప్రాజెక్టు కాలువకు గండి కొట్టిన వారిపై చర్యలు
## - సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు



వెలిగిల్లు కాలవ గండి చూపిస్తున్న సిపిఐ జిల్లా నాయకులు సిద్ధిగల శ్రీనివాసులు

వెలిగల్లు ప్రాజెక్టు కాలువకు గండి కొట్టిన ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలి సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్ధిగాల్ల శ్రీనివాసులు, మంగళవారం కాల్వ కు గండి కొట్టిన ప్రాంతాన్ని పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూవెలిగల్లు ప్రాజెక్టు ప్రజల నీటి అవసరాలను తీర్చేందుకు, వ్యవసాయానికి 24 వేల ఎకరాలకు,సాగునీరు అందించేందుకు నిర్మించిన అత్యంత కీలకమైన సౌకర్యం. ఇటువంటి ప్రాజెక్టులకు హాని కలిగించే చర్యలు ప్రజల హక్కులను, రైతుల భవిష్యత్తును నేరుగా దెబ్బతీస్తాయి అన్నారుఇప్పటికే వెలిగల్లు ప్రాజెక్టు ప్రధాన కాలువకు కొంతమంది గండి కొట్టినట్లు వెలుగులోకి వచ్చిన విషయం తీవ్రంగా ఖండించదగినది. ఈ చర్య వల్ల నీటి కాలువ వ్యవస్థ దెబ్బతినడమే కాకుండా, కిందివైపు ఉన్న పలుచోట్ల సాగునీటి సరఫరా అంతరాయం కలగే ప్రమాదం ఉంది.ఈ ఘటనపై సంబంధిత అధికార విభాగాలు వెంటనే దర్యాప్తు జరిపి, బాధ్యులైన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆస్తుల నాశనం రాష్ట్ర అభివృద్ధిపై నేరుగా ప్రభావం చూపుతుంది. ఇటువంటి చర్యలను అరికట్టేందుకు ఉదాహరణాత్మక శిక్షలు తప్పనిసరిగా అమలు చేయాలి.అలాగే, వెలిగల్లు ప్రాజెక్టు కాలువల వద్ద భద్రతా చర్యలు పెంచి, నిరంతర పర్యవేక్షణను బలోపేతం చేయాలని సంబంధిత అధికారుల నిర్లక్ష్యం పై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని.ఈ ప్రాజెక్టు ప్రజల నీటి హక్కు కోసం, రైతుల భవిష్యత్తు కోసం వెలిగల్లు వంటి ప్రాజెక్టులను రక్షించడం మనందరి బాధ్యత. తెలుసుకొని భవిష్యత్తు ఇలాంటి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లకిరెడ్డిపల్లి మండల అధ్యక్షులు అవలకుంట నాగార్జున, సిపిఐ పందెలపల్లి,గ్రామ నాయకులు నాగేంద్ర, చరణ్, రైతులు పాల్గొన్నారు

## ఈనెల 26న సిపిఐ వందేళ్ళ జైత్రయాత్ర




**గుంటూరు డిసెంబర్ 2 (లక్ష్యం న్యూస్)** .సిపిఐ ప్రజా ఉద్యమాలతో ప్రస్థానం ఆరంభించి ,ఈనెల 26 నాటికి వందేళ్లు పూర్తవుతాయని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి వెల్లడించారు. మంగళవారం కొత్తపేట మల్లయ్య లింగం భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తాడిత పీడిత ప్రజల హక్కుల కోసం, చట్టాల కోసం వందేళ్ళ క్రితం సిపిఐఆవిర్భవించి, ఉద్యమాలతో శ్రీకారం చుట్టిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పాలనలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటం సాగించిందన్నారు. ఈ క్రమంలో సిపిఐ పార్టీ పురోగమనమ్ ఈనెల 26 నాటికి 100 సంవత్సరాలుపూర్తి చేసుకుంటుంది అన్నారు. ఈ సందర్భంగా 26న దేశ ,రాష్ట్ర, జిల్లా కేంద్రాల వ్యాప్తంగా జైత్రయాత్ర కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. సిపిఐ జండా పతాక ఆవిష్కరణలు జరుగుతాయన్నారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతాంగ, కార్మిక ,ఉద్యోగ, విద్య వైద్య ప్రజా వ్యతిరేక విధానాలకు ,పాలనకు వ్యతిరేకంగా పోరు సాగిస్తామన్నారు .ఆ దిశగా కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామన్నారు. ఈ జైత్రయాత్ర కార్యక్రమంలో యావత్ ప్రజలు, పార్టీ శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని జంగాల అజయ్ కుమార్, కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఐ నేతలు అరుణ్ కుమార్, హనుమంతరావు, నా సర్ జి తదితరులు పాల్గొన్నారు.

## మాతృత్వం చాటున మృగాలు



**నవంబర్ 2 కారంపూడి (లక్ష్యం న్యూస్)** మురుగు కాలువలో రోజుల పసికందు మండల కేంద్రమైన కారంపూడి ఎస్సీ కాలనీలోని మురికి కాలువలో లభ్యమైన పసికందు పచ్చికొందును చూసి చలించిన స్థానికులు... కాలువలో నుంచి బయటికి తీసి మృతి చెందిన పసికందుని పూడ్చిన స్థానికులుమానవత్వం మచ్చుకు కూడా లేనట్లు ప్రవర్తించిన సంఘటన ఇది.. నిజంగా ఇంత దారుణంగా ఉంటారా మనుషులు అనిపించేలా చేశారు. కారంపూడి ఎస్సీ కాలనీ రోజుల పసికందును మురుగు కాలువలో వేసిన సంచలన ఘటన వెలుగుచూసింది. నవమాసాలు మోసి, కన్న ఆ కన్నతల్లి మనసు దీనికి ఎలా అంగీకరించిది అని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు....

## ఎస్టీయు బాపట్లజిల్లా శాఖ నూతన కార్యవర్గం సభ్యులకు అభినందనలు.



అధ్యక్షులు : బడుగు శ్రీనివాసు



ప్రధాన కార్యదర్శి: బొంతా వెంకటేశ్వర్లు

**కర్లపాలెం డిసెంబర్2 లక్ష్యం న్యూస్.** బాపట్ల ఎన్జీవో హెూం నందు జరిగిన రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆంధ్రప్రదేశ్ ఎస్టీయూ ఏ పి 79 వ కౌన్సిల్ సమావేశం లో ఎస్టీయు బాపట్ల జిల్లా శాఖ అధ్యక్షులుగా బడుగు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా బొంతా వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అని కర్లపాలెం మండల శాఖ అధ్యక్షులు గుడేరంకెయ్య అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్.టి.యు కర్లపాలెం మండల శాఖ అధ్యక్షులు వై. గుడేరంకయ్య, ప్రధాన కార్యదర్శి ఓ.శ్రీనివాసరావు, కోశాధికారి బి.సుబ్బారావు, గౌరవ అధ్యక్షులు పి.రామారావు, ఉపాధ్యక్షులు అరోన్ రావు, రహంతుల్లా, మహిళా కన్వీనర్ మాధవి, జిల్లా అసోసియేటివ్ అధ్యక్షులు ఎల్ బి సుభాని, జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగరాజు, జిల్లా కార్యదర్శి వై. తిరుపతయ్య, జిల్లా మహిళా కన్వీనర్ షేక్ ఆదంబి, సీనియర్ నాయకులు బత్తుల సుబ్బారావు, ఎ. సంగీతబాబు,పి.పరిశుద్ధరావు, ఆర్. అప్పారావు, జి. రామారావు, పి.రాజు, శ్రీనివాసరావు, శేషు బాబు, ఎన్. సుబ్బారావు, ఎన్.శ్రీనివాసరావు, ప్రమేష్ బాబు, వెంకటేశ్వరరావు, శ్రీహరి తదితరులు శుభాకాంక్షలు తెలిపినట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## బుధవారం శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణం లో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో లిహనుమద్ వ్రతం



**మధురవాడ లక్ష్యం న్యూస్ డిసెంబర్ 02** చంద్రంపాలెం జాతర గట్టు శ్రీదుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో క్షేత్ర పాలకుడు అయిన శ్రీ పంచ ముఖ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో హనుమద్ వ్రతం కార్యక్రమం ఘనంగా జరుపబడును అని ఆలయ ధర్మకర్త ప్రకటించారు కార్యక్రమ వివరాలు , బుధవారం ఉదయం 7 గంటలకు ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం, అనంతరం సింధూరంతో ప్రత్యేక అలంకరణ, అనంతరం సింధూరార్చన, నాగవల్లీ దళార్చన పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు నిర్వ హించి నీరాజన మంత్ర పుష్పం, తీర్ధ ప్రసాదాలు వితరణ ఈ సందర్భంగా శ్రీ మారుతి భక్తి రంజని బృందం గాజువాక వారిచే సుందరా కాండ పారాయణం,భక్తి గీతాలతో కూడిన కచేరి నిర్వహించడం జరుగు తుందని శ్రీ దుర్గాలమ్మ ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్ర శేఖర్,కమిటీ ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, సెక్రటరీ నాగోతి తాతారావు తదితరులు తెలిపారు అదే విధంగా ఈరోజు మంగళ వారం కావడంతో పంచముఖ ఆంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం, పూల మాలలు, తులసి మాలలతో అలంకరించి సింధూరార్చన, తమలార్చన మొదలగు పూజా కార్యక్రమాలు నిర్వహించి నీరాజన మంత్ర పుష్పం ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, శంకర్ స్వాములు సమ ర్పించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# అర్హత కలిగిన వారు విద్యా వాలంటీర్లకి దరఖాస్తు చేసుకోవచ్చు.

**కర్లపాలెం డిసెంబర్ 2 లక్ష్యం న్యూస్.**

కర్లపాలెం మండలం ఎంవి రాజుపాలెం ఉన్నత పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు విద్యా వాలంటీర్లను జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా నియమిస్తున్నట్లుగా మండల విద్యాశాఖ అధికారి టి యు మనోరంజని మంగళవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ ఆ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీషు, బైలాజికల్ సైన్స్, సోషల్ స్టడీస్ నాలుగు పోస్టులు కి వాలంటీర్లు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు,కావున అర్హత కలిగిన వారు డిసెంబర్ 3 , 4 తేదీల్లో సంబంధిత పత్రాలతో మండల విద్యా మండల కేంద్రం కర్లపాలెం లో ఉన్న ఎంవీరాజుపాలెం కార్యాలయం నీ సంప్రదించగలరని ఆమె ఒక ప్రకటన తెలిపారు.

# అగ్ని ప్రమాద బాధితులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సహాయం



**చల్లపల్లి: డిసెంబర్ 2 లక్ష్యం న్యూస్**

అగ్ని ప్రమాద బాధితులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో సహాయం అందచేశారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు రామానగరంలోని కుమ్మర్ల బజారులో యర్రారపు వీరాంజనేయులు తన కుటుంబంతో నివసించే పూరిల్లు ఇటీవల అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. ఆదివారం బాధిత కుటుంబాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డిస్ట్రిక్ట్ చైర్మన్ డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్ పరామర్శించి, వ్యక్తిగతంగా రూ.5వేలు ఆర్థిక సహాయం అందచేశారు. చల్లపల్లి సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ స్టీల్ సామాగ్రి సెట్, హెవీ టార్పాలిన్, బియ్యం, సరుకులను సబ్ బ్రాంచ్ చైర్మన్ నడకుదురు లీలాబ్రహ్మేంద్ర డీ.ఆర్.కే ప్రసాద్ చేతులమీదుగా అందచేశారు. కార్యక్రమంలో సబ్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు పేరం మధుసూధనరెడ్డి, ప్రతినిధులు ఆకురాతి హరిప్రసాద్, బళ్లా మధు, ట్రెజరర్ ఎండీ.ఏ.కే.జిలాని పాల్గొన్నారు.

# ఈనెల 5 వ నిర్వహించనున్న మెగా పేరెంట్ టీచర్స్ సమావేశానికి సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యాధికారులకు సూచించారు.





**మచిలీపట్నం డిసెంబర్ 2 లక్ష్యం న్యూస్**

మెగా పిటిఎమ్ నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ నగరంలోని పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులతో ముఖాముఖి మాట్లాడి చేపట్టవలసిన అంశాలపై దిశా నిర్దేశం చేశారు. తొలుత నగరంలోని రాజుపేట నగరపాలక సంస్థ ప్రత్యేక ప్రాథమిక ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు.. అక్కడ విద్యార్థులకు నిర్వహిస్తున్న ఎఫ్.ఎల్.ఎన్ ( ఫౌండేషన్ లిటరసి న్యూమరసి) బేస్ లైన్ పరీక్షలను కలెక్టర్ పరిశీలించారు.అనంతరం దేశాయిపేట లోని నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసిన విజ్ఞానాన్ని కలిగించే జాదూయి పితారా వివిధ రకాల పరికరాలను, క్రికెట్, ఫుట్బాల్ వంటి క్రీడా సామాగ్రిని పరిశీలించారు. మెగా పేరెంట్ టీచర్స్ సమావేశానికి సంబంధించి విద్యార్థుల తల్లిదండ్రులు అందరికీ సమాచారం అందించారా లేదా మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు సజావుగా చేస్తున్నారా లేదా అని కలెక్టర్ ప్రధానోపాధ్యాయులను విచారించారు. విద్యార్థుల పురోగతిని తెలిపే హెూలిస్టిక్ కార్డులు,బేస్ లైన్ పరీక్షల నివేదికలు విద్యార్థుల తల్లిదండ్రులకు అందజేసి విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నారో అవగాహన కలిగించాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు, ఈ సమావేశానికి మంత్రివర్యులు కూడా వస్తారని అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఐ ఎఫ్ పి ప్యానెల్స్ ద్వారా విద్యను బోధిస్తున్న విధంగానే వివిధ రకాల పరికరాలను ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలన్నారుఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిప్యూటీ ఈవో శేఖర్ సింగ్, ఎంఈఓ లు దుర్గాప్రసాద్, గురు ప్రసాద్, శోభారాణి,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, సిఆర్పి యూనస్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# రైతు సేవ కేంద్రం నుండి వరి ధాన్యం సేకరణ

**పెదకాకాని, డిసెంబర్ 2. లక్ష్యం న్యూస్:**



మండల పరిధిలోని తక్కెలపాడు గ్రామంలోని గల రైతు సేవ కేంద్రం నుండి వరి ధాన్యం సేకరణలో భాగంగా మొట్టమొదటి ధాన్యం లోడును భార్గవ సాయి రైస్ మిల్లు నకు పంపించడం జరిగినది.తక్కెలపాడు గ్రామ రైతు కావూరి శివన్నారాయణ కు సంబంధించిన 38 క్వింటాళ్ల వరి ధాన్యమును గుంటూరు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎన్.మోహన్ రావు, పెదకాకాని తహసీల్దార్ కృష్ణ కాంత్ సారధ్యంలో పంపించడం జరిగినది. రైతులు ఎవరైనా వరి ధాన్యాన్ని ప్రభుత్వానికి అమ్మదలుచుకుంటే ధాన్యంలో 17% తేమ ఉండేటట్టు చూసుకొని, సంబంధిత రైతు సేవ కేంద్రంని సంప్రదించినచో ధాన్యం స్వీకరించబడినని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి రమణ కుమార్,గ్రామ నాయకులు మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# పెందుర్తి మండలంలో మన పల్లెకు - మన ఎమ్మెల్యే కార్యక్రమం

**విశాఖపట్నం ,డిసెంబర్ 02 (లక్ష్యం న్యూస్):**

ఈరోజు పెందుర్తి నియోజకవర్గం పెందుర్తి మండలం అక్కిరెడ్డిపాలెం గ్రామంలో మన పల్లెకు - మన ఎమ్మెల్యే కార్యక్రమం పాల్గొని ఆ యొక్క గ్రామంలో ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రామ నాయకులు మరియు ప్రజల వద్దనుండి అర్జీలను స్వీకరించిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు.ప్రతి గ్రామ సమస్య తెలుసుకోవడానికే మన పల్లెకు మన ఎమ్మెల్యే కార్యక్రమంముఖ్య ఉద్దేశం 2024 ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవడానికి గెలిచినప్పటి నుండి ఉమ్మడి కూటమి ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు. మన పల్లెకు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా పెందుర్తి మండలంలో అక్కిరెడ్డిపాలెం, కొత్త కాలనీ,ఎన్టీఆర్ కాలనీ,బొడ్డపూడిపాలెం గ్రామాల్లో పర్యటించడం జరిగినది గుర్రంపాలెం పంచాయతీ ఎన్టీఆర్ కాలనీ లో సుమారు 40 లక్షల రూపాయల నిర్మించిన సీసీ రోడ్లు సిసి డ్రైన్లు ప్రారంభించడం జరిగినది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు రెండు కళ్ళులాగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఈ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు త్వరితగతిన జరుగుతున్నాయి అన్నారు. ముఖ్యంగా అదేవిధంగా కొన్ని శాఖల్లో గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలపై ఫిర్యాదులు,రహదారుల మరమ్మత్తులు, సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ లు, మంచినీటి కోసం ఆర్వో ప్లాంట్ నిర్మాణం,ఎన్ఆర్ఈజీఎస్ పనులు,అంగన్వాడి కేంద్రాలు, వీధి దీపాలు, ఇంటి కొళాయిలు, ఇంటి పట్టాల సమస్యలు, రెవెన్యూ సమస్యలు,కళ్యాణ మండపం, హ్యాండ్ బోర్లు పెన్షన్లు,కాలుష్యంపై గ్రామం నుండి వచ్చిన అన్ని ఫిర్యాదులను పరిష్కరించి ప్రజలకు నచ్చే విధంగా ప్రజలు మెచ్చే విధంగా కార్యక్రమాలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో భవిష్యత్తులో ప్రతి సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధికారి అప్పలరాజు , మండల రెవెన్యూ అధికారి వెంకట అప్పారావు , పెందుర్తి పోలీస్ స్టేషన్ సిఐ సతీష్ కుమార్, మండల ప్రజా పరిషత్ ఉన్నత అధికారులు, ఎంపీపీ నాగమణి , గ్రామ సర్పంచ్ ఉగ్గిన గోవిందరాజు ,




ఎంపీటీసీ గవ్రెడ్డి మాలతి నగేష్ గారు, మాజీ సర్పంచ్ సుఖవాసి అజయ్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అక్కిరెడ్డి నరసింహమూర్తి, ఉగ్గిన దేవుడు,నియోజవర్గం బిజెపి ఇన్చార్జ్ గొర్లి రాము నాయుడు , పెందుర్తి పిఎసిఎస్ చైర్మన్ అయిత సింహాచలం గ, పిఎసిఎస్ డైరెక్టర్ ఉగ్గిన అచ్చి బాబు , పెందుర్తి మాజీ ఏఎంసి చైర్మన్ వేగి దివాకర్ , పెందుర్తి మార్కెటింగ్ వైస్ చైర్మన్ గొర్రెపల్లి సోము నాయుడు , మండల పార్టీ అధ్యక్షులు కోరుపోలు రాము నాయుడు, సరిపిల్లి ఎంపీటీసీ గొల్లవిల్లి రమణ, గ్రామ మాజీ సర్పంచ్ అక్కిరెడ్డి చిన్న రమణ, గ్రామ నాయకులు ,పెందుర్తి మండలం ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రంగుల పిచ్చితో పేదల సొంతింటి కలను

# నీరుగార్చిన పాపం వైసీపీదే : ప్రత్తిపాటి

**-టిడ్కో ఇళ్లపై, జగన్ తీసుకున్న రుణం తమపై పడిందన్న బాధలో ప్రజలున్నారు.**

**-ఏప్రియల్ నాటికి పట్టణంలో నిర్మిస్తున్న 5,520 టిడ్కోఇళ్లల్లో గృహ ప్రవేశాలు చేయిస్తాం.**

**-టిడ్కో గృహాల నిర్మాణం.. లబ్ధిదారులకు రుణమంజూరుపై అధికారులు, బ్యాంకర్లు, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**

**చిలకలూరిపేట డిసెంబర్ 2 లక్ష్యం న్యూస్**







2019-24 మధ్య వైసీపీ ప్రభుత్వం టిడ్కో గృహాల్ని నిరుపయోగంగా మార్చి లబ్ధిదారులకు తీవ్ర అన్యాయం చేసిందని, గత పాలకులు రంగుల పిచ్చితో పేదల సొంతింటి కలను నీరుగార్చారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన పట్టణంలోని టిడ్కో గృహాల నిర్మాణం.. కేటాయింపు.. లబ్ధిదారులకు రుణ మంజూరు తదితర అంశాలపై సంబంధిత అధికారులు, బ్యాంకర్లు, ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులతో మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించి, మీడియాతో మాట్లాడారు.ఫేజ్ -1లో ఇళ్లు మంజూరైన 520 మంది లబ్ధిదారులకు ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల ద్వారా రుణం..ఇళ్లు పొందిన లబ్ధిదారులకు జాతీయ బ్యాంకులు ఇప్పటికీ వివిధ కారణాలతో రుణాలు మంజూరు చేయలేదని, వారికి రుణాలు అందించేందుకు కొన్ని హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలు ఆసక్తిగా ఉన్నాయని ప్రత్తిపాటి చెప్పారు. ఈజీ హౌసింగ్ ఫైనాన్స్, ఐ.ఐ.ఎఫ్.ఎల్ ఫైనాన్స్ సంస్థలు టిడ్కో లబ్ధిదారులకు రుణాలివ్వడానికి ముందుకొచ్చాయన్నారు. ఇళ్లను సద్వినియోగం చేసుకునేవారికి నిబంధనలు సడలించి లబ్ధిదారులకు న్యాయం చేస్తామని సదరు సంస్థల ప్రతినిధులు చెప్పారని ప్రత్తిపాటి తెలిపారు. ఫేజ్ -1 లో అర్హత పొందిన 520 మంది లబ్ధిదారులకు ఇళ్లు ఇవ్వాల్సి ఉందని, వారంతా ఒకేసారి పూర్తిసొమ్ము కట్టినా, లేదా బ్యాంకులు, ప్రైవేట్ సంస్థల రుణం తీసుకున్నా ఇళ్లు రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుం దన్నారు. ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులు పదిరోజుల్లో రుణాలు అందించేలా చూస్తామని హామీ ఇచ్చారని ప్రత్తిపాటి చెప్పారు. టీడీపీ ప్రభుత్వం ఎలక్ట్రానిక్ పద్ధతిలో కేటాయించిన ఇళ్లను కూడా జగన్ రద్దుచేసి, పేదల ఆశలపై నీళ్లు చల్లాడు2014లో టీడీపీ ప్రభుత్వం పేదలకు సొంతిళ్లు అందించి వారి కలలను నిజం చేయాలనే గొప్పఆశయంతో కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో గృహాల నిర్మాణం చేపట్టిందన్నారు. 80 నుంచి 90శాతం వరకు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి రాజకీయాలకు అతీతంగా..ఎలక్ట్రానిక్ పద్ధతిలో డ్రా తీసి లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలు అందచేయడం జరిగిందన్నారు. కానీ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం కేటాయించిన ఇళ్లను కూడా రద్దుచేసి, లబ్ధిదారుల ఆశలపై నీళ్లు చల్లిందని, తామే సొంతంగా ఇళ్లు నిర్మించి ఇస్తామన్న వైసీపీనేతలు చివరకు పేదల్ని నమ్మించి మోసగించిందన్నారు. రూపాయి ఖర్చు లేకుండా పేదలకు ఇళ్లు అందిస్తామని నమ్మబలికిన జగన్.. టీడీపీప్రభుత్వం నిర్మించిన ఇళ్లపై తన పార్టీ రంగులు వేయించి, ఇళ్లపై తన బొమ్మలు వేయించుకొని చివరకు పేదల ఇళ్లను తాకట్టు పెట్టి రుణం పొందాడన్నారు. ఆ రుణభారం తమపై పడటంతో ఏం చేయాలో తెలియక పేదలు గగ్గోలు పెడుతున్నారని, జగన్ అధికారం కోల్పోయినా.. ఆయన పాపాలు మాత్రం ప్రజల్ని వేధిస్తూనే ఉన్నాయని ప్రత్తిపాటి చెప్పారు. గెలిచిన వెంటనే టిడ్కో గృహాలపై దృష్టి పెట్టి, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేశానుకూటమిప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ తప్పుల్ని సరిచేస్తూ.. అసంపూర్తిగా ఉన్న టిడ్కో గృహాల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. గతంలో దెబ్బతిన్న ఇళ్లకు మరమ్మతులు, మౌలిక వసతుల కల్పనతోపాటు.. ప్రార్థనామందిరాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సచివాలయ భవనాలు, కులవృత్తుల వారికి ప్రత్యేక గదులు, శ్మశానాల ఏర్పాటు వంటివి టిడ్కో గృహ సముదాయం వద్ద చేపట్టినట్టు ప్రత్తిపాటి పేర్కొన్నారు. టిడ్కో ఇళ్లలో నివాసముండే వారికి ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదన్న సదుద్దేశంతో తాను వచ్చాక టిడ్కో సముదాయంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేయించానని, అసాంఘిక కార్యకలపాలకు అడ్డుకట్ట వేయించడం జరిగిందని ప్రత్తిపాటి చెప్పారు.

**వచ్చే ఏప్రియల్ నాటికి 5,520 ఇళ్లల్లో గృహ ప్రవేశాలు చేయిస్తాం..**

వచ్చే ఉగాది నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలనే కృత నిశ్చయంతో కూటమిప్రభుత్వం ఉందన్న ప్రత్తిపాటి. ఆ క్రమంలో పట్టణంలో నిర్మించిన 5,520 ఇళ్లల్లో ఏప్రియల్ నాటికి గృహప్రవేశాలు జరిగేలా కార్యాచరణ చేపట్టామన్నారు. ఇళ్లు పొందిన లబ్ధిదారులు వాటిలో నివాసముండకపోతే.. వారు అర్హులైన ఇతరులకు వాటిని అప్పగించాలని ఆయన సూచించారు. నివాసం ఉండకపోతే నీటి పంపులు, మరుగుదొడ్లు, పైపులు, ఎలక్ట్రిక్ వ్యవస్థ పాడవతున్నాయన్నారు. ఎవరో ఒకరు నివాసముంటే ఇళ్లు పాడైపోకుండా ఉంటాయని, తద్వారా ప్రభుత్వంపై అదనపు భారం పడదనేదే తమ ఉద్దేశమన్నారు.సమీక్ష సమావేశంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, పిల్లి కోటేశ్వరరావు, బేరింగ్ మౌలాలి, కోటేశ్వరరావు, కనమర్లపూడి రమేష్, తుపాకుల అప్పారావు, మెప్మా పీడీ, బ్యాంకు అధికారులు , మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు , టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి తో ఇమ్యూనిటి వ్యవస్థ దెబ్బ

## - కెయూ లో అవగాహన సదస్సు

**మచిలీపట్నం డిసెంబర్ 2 లక్ష్యం న్యూస్**

: ఎయిడ్స్ వల్ల శరీరంలో ఇమ్యూనిటి వ్యవస్థ దెబ్బతింటుందని, కొన్ని జాగ్రత్తల తీసుకోవడం వల్ల ప్రాణాలకు వచ్చే ముప్పు ఏమి ఉండదని పలువురు వక్తలు పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భముగా సోమవారం ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యములో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భముగా ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, తగు జాగ్రత్తలు తీసుకుంటే ఎంటువంటి ప్రాణహాని ఉండదన్నారు. ఎన్ఈపి సారధి నోడల్ అధికారిని డా. సుశీల మాట్లాడుతూ హెచ్ఐవి పాజిటివ్ వల్ల శరీరం లో ఇమ్యూనిటి వ్యవస్థ దెబ్బతింటుందని, మెరుగైన చికిత్స అందుబాటులోకి వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా. సల్మా, డా. రవి, డా. శేషారెడ్డి, డా. శాంతికృపా, ఫార్మసీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.






# నూతన వధూవరులను ఆశీర్వదించిన మర్రి రాజశేఖర్

**చిలకలూరిపేట డిసెంబర్ 2 లక్ష్యం న్యూస్:**

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అగ్రగామి సంస్థ అయిన విజేత సూపర్ మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మురకొండ జగన్మోహన్ రావు కుమారుని వివాహం గత నెల 23న వైజాగ్ కన్వెన్షన్, విశాఖపట్నం నందు జరిగింది. ఈరోజు గుంటూరు నగరంలోని ది క్యాపిటల్ హెూటల్ నందు రిసెప్షన్ వేడుక జరుగుచుండగా ఆవేడుకకు శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ హాజరై నూతన వధూవరులు సందీప్ చౌదరి - డాక్టర్ రాజ్యలక్ష్మి లను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# దివిసీమకు ప్రపంచ ప్రఖ్యాతి తెచ్చిన మహనీయుడు కృష్ణారావు

- గుత్తికొండ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టీడీపీ నాయకులు గుత్తికొండ కళ్యాణ్
- కృష్ణారావు శత జయంతి సందర్భంగా తెలుగురావుపాలెం నాయకుల ఘన నివాళి







**అవనిగడ్డ: డిసెంబర్ 2 లక్ష్యం న్యూస్**

దివిసీమకు ప్రపంచ ప్రఖ్యాతి తెచ్చిన మహనీయుడు ఎంవీ కృష్ణారావు అని గుత్తికొండ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టీడీపీ నాయకులు గుత్తికొండ కళ్యాణ్ అన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి, ఆర్త జన బంధువు స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం అవనిగడ్డ వంతెన సెంటర్లో కృష్ణారావు విగ్రహానికి నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఘంటసాల మండలం తెలుగురావుపాలెం గ్రామం నుంచి టీడీపీ నేత గుత్తికొండ కళ్యాణ్, మాజీ సర్పంచులు పైడిపాముల నెహ్రూ, ఆరుంబాక రవి, టీసీ డైరెక్టర్ గుత్తికొండ వెంకట హేమ కుమార్, గుత్తికొండ సీతా రామాంజనేయులు, వెనిగళ్ల వెంకట్రావు, పర్వతనేని లవకుశ మురళీకృష్ణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ తెలుగు జాతి కీర్తి కిరీటంలా నిలిచే స్థాయిలో తెలుగు భాషకు సేవ చేసిన కృష్ణారావు కృషికి గుర్తుగా రాష్ట్ర అధికార భాషా కమిషనుకు మండలి వెంకట కృష్ణారావు పేరు పెట్టడం గర్వకారణం అన్నారు. స్వచ్ఛమైన రైతుగా తన నియోజకవర్గంలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగేందుకు విస్తృత ప్రణాళికతో కృషి చేసిన కృషి చేసిన కృష్ణారావు తెలుగు భాష పునరుజ్జీవానికి ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణ ద్వారా నిలువెత్తు తెలుగు సంతకం అనే గుర్తింపు పొందారని తెలిపారు. తండ్రి బాటలో నియోజకవర్గ సమగ్ర ప్రగతికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆదర్శనీయ నాయకులు అన్నారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం బాబూరావు, పీఏసీఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, మాదివాడ రత్నారావు, యర్రంశెట్టి సుబ్బారావు, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానేపల్లి కోటయ్య, ప్రముఖ న్యాయవాది బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, దివిసీమ లలిత కళా సమితి ప్రధాన కార్యదర్శి కూనపరెడ్డి చంద్రశేఖర్, గాంధేయవాది గరికపాటి సీతారామయ్య, టీసీ అధ్యక్షుడు రేపల్లె రవీంద్ర, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు బండే రాఘవ, బచ్చు శ్రీహరి, విశ్వనాధుని మురళీ మోహన్, దేగల రాఘవ, బాలు శ్రీనివాస్, చెన్ను గాంధీ, చెన్ను బాబూరావు, మండలి రామ్మోహనరావు, విశ్వనాధపల్లి పాప, ఆకుల సీతామహాలక్ష్మి, మత్తి శివపార్వతి, బడే సుబ్బారావు, షేక్ బాబావలీ, వాహేదుల్లా, గుడివాక నరహరి, బచ్చు ఆదినారాయణ, తోట రాంబాబు, గరికపాటి శ్రీను, దామెర్ల సతీష్, యాసం శ్రీరాములు, మెగావత్ గోపి, మైలా హరిబాబు, కొండవీటి పాండురంగారావు, తెలుగురావుపాలెం నుంచి శశికాంత్, వసంతరావు, ప్రవీణ్, సుధీర్ బాబు, పృథ్వీరాజ్, హర్షవర్ధన్, అనిల్, రాహుల్, రవి, రాజేష్, రాకీ తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న, మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారి వాజ్ పేయి గారి విగ్రహ స్థాపన కోసం జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా గారిని కలిసిన బిజెపి జిల్లా రాష్ట్ర నాయకులు...






**గుంటూరు సిటీ డిసెంబర్ 2(లక్ష్యంన్యూస్)**

భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ గారి శత జయంతి ఉత్సవాలలో భాగంగా వారు ఈ దేశానికి చేసిన సేవలను భావితరాలకు గుర్తు చేసే విధంగా గుంటూరు నగరంలోని కార్పొరేషన్ పరిధిలో వారి విగ్రహాన్ని రాజేంద్రనగర్ వెల్కమ్ హొటల్ ఎదురు మరియు జిటి రోడ్ చుట్టుగుంట దగ్గర వారి విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా గారిని కలిసి అటల్ బిహారీ వాజ్ పేయి గారు చేసిన సేవలకు గుర్తుగా భవిష్యత్తు తరాలకు మార్గదర్శనం తెలియ జేయాలనే సంకల్పంతో వారి విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ బిజెపి జిల్లా, రాష్ట్ర నాయకులు కలిసి జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ని కలిసిన వారిలో జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, మీడియా ప్యానలిస్టు తాడువాయ్ రామకృష్ణ, బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వెలగలేటి గంగాధర్, బిజెపి సీనియర్ నాయకులు నేరెళ్ల మాధవరావు, పాలపాటి రవికుమార్, కొక్కెర శ్రీనివాస్ యాదవ్, చరక కుమార్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణ, తోట శ్రీనివాసరావు మరియు పునీత్ అశోక్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత

- సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ యాభై మందికి రూ.51,89,869లు పంపిణీ
- సీఎం చంద్రబాబుకు ధన్యవాదములు: మండలి బుద్ధప్రసాద్




**అవనిగడ్డ: డిసెంబర్ 2 లక్ష్యం న్యూస్**

పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తోందని అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తెలిపారు. మంగళవారం సాయంత్రం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ యాభై మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరు అయిన రూ.51,89,869లు ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ అత్యవసర వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సహాయం కోరుతూ పేదలు సమర్పించే దరఖాస్తులను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాధ్యమైనంత వేగంగా ఆమోదిస్తూ పేదలకు సహాయం చేస్తున్నారని తెలిపారు. సీఎంఆర్ఎఫ్ సహాయం పార్టీలకు అతీతంగా అందిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అవనిగడ్డ నియోజకవర్గంలో ఇప్పటివరకు 861 మందికి రూ.6,94,13,626లు ఆర్థిక సహాయం అందించినట్లు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ వివరించారు. లబ్ధిదారుల తరపున సీఎం చంద్రబాబుకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ధన్యవాదములు తెలిపారు.

# పంచాయతీరాజ్ కమిషనర్‌ను కలిసి నిధుల విడుదల కోరిన ఎమ్మెల్యే అరవింద బాబు



**నరసరావుపేట డిసెంబర్ 02 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ శాఖ నిధులు తక్షణం విడుదల చేయాలని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు కోరారు. మంగళవారం సచివాలయంలో పంచాయతీరాజ్ కమిషనర్ మల్లవరపు కృష్ణ తేజ ని శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు కలిసి కోరారు. నరసరావుపేట ఏరియా హాస్పిటల్ చైర్మన్ లక్కిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, అడ్వకేట్ చిన్నపరెడ్డి లతో కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని గ్రామ పంచాయతీలకు కేటాయించిన పంచాయతీరాజ్ నిధులు మరియు గతంలో పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే క్లియర్ చేయాలని కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. నిధులు సకాలంలో అందితే గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి ముఖ్యమైన పనులు వేగంగా పూర్తవుతాయని వివరించారు. కమిషనర్ మల్లవరపు కృష్ణ తేజ ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలించి, నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు..

# కేంద్ర ప్రభుత్వ పథకాల్ని చిరు, వీధి వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలి : ప్రత్తిపాటి

- ట్రాఫిక్ కు, ప్రజలకు ఇబ్బంది లేకుండా వ్యాపారులు తమ కార్యకలాపాలు నిర్వహించుకోవాలి.
- చిరు .. వీధి వ్యాపారులకు 25 తోపుడు బండ్లు అందచేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.






**చిలకలూరిపేట డిసెంబర్ 2 లక్ష్యం న్యూస్**

చిరు, వీధి వ్యాపారులు ప్రయోజనాల కోసం కూటమిప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ స్ట్రీట్ బజార్లు ఏర్పాటు చేయాలన్నఆలోచనలో ఉందని, ఇప్పటికే నెల్లూరు పట్టణంలో అధునాతన హంగులతో కొన్ని దుకాణాలు ఏర్పాటు చేసి వ్యాపారులకు ఇవ్వడం జరిగిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన పట్టణంలోని వీధి, చిరు వ్యాపారులకు జేడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు తో కలిసి తోపుడు బండ్లు అందచేశారు. స్థానిక రోటరీ క్లబ్ సభ్యులు, టీడీపీ నాయకులు కీ.శే తియ్యగుర కోటిరెడ్డి, మక్కెన చిన్నరమయ్య జ్ఞాపకార్థం రోటరీ విభాగం తయారుచేయించిన 25 బండ్లను 25 మంది లబ్ధిదారులకు అందించిన అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై చిరు, వీధి వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలన్న ప్రత్తిపాటి. ఆర్థిక క్రమశిక్షణ, నాణ్యతతో కూడిన వస్తువులు, ఆహారపదార్థాల విక్రయంతో వ్యాపారంలో రాణించవచ్చు న్నారు.

**బ్యాంకులు చిరు, వీధి వ్యాపారులు ఉన్నతికి సహకరించాలి..**

చిరు, వీధి వ్యాపారుల పనితీరు, ప్రతిభ, ఆదాయాన్ని కొలమానంగా తీసుకొని బ్యాంకులు వారి వ్యాపారాభివృద్ధికి సహకరించాలని ప్రత్తిపాటి సూచించారు. పట్టణంలోని చిరు, వీధి వ్యాపారులకు ప్రభుత్వపరంగా అవసరమైన సహాయసహకారాలు అందిస్తామని, వారు కూడా బాధ్యతాయుతంగా వ్యాపారాలు నిర్వహించుకోవాలన్నారు. ప్రధాన కూడళ్లలో వ్యాపారాలు చేసుకునేవారికి తోపుడు బండ్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ట్రాఫిక్ కు అడ్డంకులు లేకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చిరు వ్యాపారులు తమ కార్యకలాపాలు కొనసాగించుకోవాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. తోపుడు బండ్లు అందించిన రోటరీ క్లబ్ సభ్యులు ఉప్పుటూరి ప్రసాద్, రామ సుబ్బారావు, చిలుకూరి శ్రీనివాసరావు, అడుసుమల్లి మోహనరావు తదితరులకు ఈ సందర్భంగా ప్రత్తిపాటి ప్రత్యేక అభినందనలు తెలిపారు. స్థానిక విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందజేత, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో కూడా తమ వంతు సేవలందిస్తున్న రోటరీ క్లబ్ నిర్వాహకుల సేవలు వెలకట్టలేనివని ప్రత్తిపాటి చెప్పారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, టీడీపీ నాయకులు తేళ్ల సుబ్బారావు, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, మల్లెల శివనాగేశ్వరరావు, మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, రోటరీ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఇంటి కల సాకారం చేస్తాం




**.గుంటూరు డిసెంబర్ 2 (లక్ష్యం న్యూస్)**

పశ్చిమ లో గూడు లేని పేదలందరికీ నూతనంగా స్థలం లేదా ఇంటి సదుపాయాన్ని కల్పిస్తామని ఎమ్మెల్యే గళ్ళ మాధవి ప్రకటించారు. ఇప్పటికే అసంపూర్తిగా మిగిలిపోయిన టిట్కో గృహాలను, సంపూర్ణంగా పూర్తి చేసి లబ్ధిదారులకు గృహ యోగ్య భాగ్యం కల్పించామన్నారు. అలాగే జగనన్న కాలనీలలో పట్టాలిచ్చి ,ఇంతవరకు ప్లాట్లు చూపని వారికి తాజాగా ఇళ్ల స్థలాలు చూపేమని చెప్పారు. నూతనంగా ఈప్పటి వరకు ఇంటి భాగ్యం లేని పేదలకు స్థలం లేదా గృహ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. ఆ దిశగా దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను త్వరలో ప్రారంభం చేస్తున్నట్లు మాధవి ప్రకటించారు. ప్రతి పేదవానికి గూడు కల్పించడమే కుటమీ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. మంగళవారం శ్రీనివాసరావు తోటలోని కార్యాలయంలో ప్రత్యేక మహిళ గ్రీవెన్స్ డే నిర్వహించారు. ప్రతి మంగళవారం మాదిరిగానే మహిళలు తమ సమస్యలను ఎమ్మెల్యే మాధవికి వివరించారు. సమస్యలను సావధానంగా ఆలకించిన ఎమ్మెల్యే పరిష్కార చర్యలకు భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు వ సమస్యలు పరిష్కారమై మహిళలు సంతృప్త చెందడం పట్ల గల్లా మాధవి హర్షం వ్యక్తం చేశారు.

# ముస్లిం కళాశాలలో నేడు మెగా జాబ్ మేళా



**గుంటూరు డిసెంబర్ 2 (లక్ష్యం న్యూస్)**

పొన్నూరు రోడ్డులోని ఆంధ్ర ముస్లిం కళాశాలలో బుధవారం మెగా జాబ్ మేళా జరుగుతుందని ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ వెల్లడించారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ సహకారంతో జరిగే ఈ మేళాలో పలు ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నారని, వెల్లడించారు. కంపెనీలలో నీ ప్రైవేట్ ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేసుకోవడం జరుగుతుందన్నారు. 10వ తరగతి నుండి ఇంటర్ ,డిగ్రీ, పిజి వరకు అలాగే, ప్రొఫెషనల్ కోర్సులైన ఐటిఐ, పాలిటెక్నిక్, బి. టెక్ తోపాటు మెడికల్ ,పారా మెడికల్ కోర్సులు చేసిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటలనుండి ముస్లిం కళాశాలలో జరిగే జాబ్ మేళా, సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతుందన్నారు. ఆసక్తిగల నిరుద్యోగ యువత తమ తమ సర్టిఫికెట్స్, జిరాక్స్ తో హాజరై జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నసీర్ కోరారు .ప్రైవేట్ ఉద్యోగాల లో తగిన అనుభవము ,శిక్షణ లభించిన అనంతరం మంచి భవిష్యత్తు ఉంటుందని వెల్లడించారు.జీతం పదివేల నుండి 30 వేల వరకు నెలకు ఉంటుందని తెలిపారు. యావత్ తూర్పు నియోజకవర్గ నిరుద్యోగ యువతఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నసీర్ కోరారు

# పెదవడ్లపూడి గ్రామంలో

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ

### - మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు



**మంగళగిరి డిసెంబర్ 02 ( లక్ష్యం న్యూస్)**

పెద్దవడ్లపూడి గ్రామంలో మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును టిడిపి నాయకులు అందజేశారు. పెద్దవడ్లపూడి గ్రామానికి చెందిన దాసరి ఫణి సుమంత్ కార్తీక్ చైతన్య కు 43,000/- వేల రూపాయల చెక్కును, టిడిపి నాయకులు అందజేశారు. సహాయనిది చెక్కు అందుకున్న లబ్ధిదారులు మంత్రి స్థానిక శాసనసభ్యులు నారా లోకేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు. చెక్కులు అందజేసిన వారి లో మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, సీనియర్ నాయకులు మాదల రమేష్ బాబు, మీనిగల వెంకటేష్, మొద్దుకూరి రమేష్ బాబు, షేక్ బాజీ(నేపాల్), కంచర్ల బుల్లబ్బాయ్, గోపి తదితరులు పాల్గొన్నారు

# కమ్యూనిటీ హాల్‌కు స్థలం, నిధులు కేటాయించాలి



**మంగళగిరి డిసెంబర్ 02 ( లక్ష్యం న్యూస్)**

నవులూరు, రాజధాని ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా యాదవ సమాజ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు.యాదవ కమ్యూనిటీ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించి, పది కోట్ల రూపాయల నిధులతో కమ్యూనిటీ హాల్‌ను నిర్మించాలని సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. అంతేకాక, యాదవ వర్గ సంక్షేమ కార్యక్రమాల విస్తరణ కోసం యాదవ కార్పొరేషన్‌కు ఆరు వేల కోట్ల రూపాయలు కేటాయించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం అధ్యక్షులు, హైకోర్టు న్యాయవాది కుర్రా శ్రీనివాస్ యాదవ్, మంగళగిరి యాదవ సేన అధ్యక్షులు తోట శివరాంప్రసాద్ యాదవ్, కుర్ర పున్నారావు యాదవ్, రుద్ర వీరయ్య యాదవ్, బత్తుల శ్రీను యాదవ్, బత్తుల నాగరాజు యాదవ్, తోట నాగరాజు, బత్తుల హనుమంతరావు, సార మేకల సాంబశివరావు తదితర నేతలు పాల్గొన్నారు.

# పేరుకే అపర కర్మల భవనం :-అక్కడ అంతా డబ్బులె




**పెదకాకాని, డిసెంబర్ 2. లక్ష్యం న్యూస్ :** మండల కేంద్రమైన పెదకాకాని పల్లాలమ్మ చెరువు కట్టపై దాతల సహకారంతో ఎటువంటి అనుమతులు లేకుండా మొత్తం సంఘం వారు అపర కర్మల భవనంను నిర్మించారు. అక్కడ ఎటువంటి కార్యక్రమాలు చేసుకోవాలన్న ప్రతిదానికి రేటు ఉంటుందని, ఆ రేటు ప్రకారంగా పేదలైన, ధనికులైన కట్టాల్సిందేనని, ప్రభుత్వ భూమిలో ఆ భవనాన్ని నిర్మించి అధిక రేట్ లో వసూలు చేయటం ఏంటి అని గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అక్కడ ఏసీ బాక్స్ పెట్టాలన్న, వాహనం కావాలన్నా, ఫంక్షన్ చేసుకోవాలన్న దానికి ఒక అధిక రేట్లు వసూలు చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అస్తికులు ఉంచాలంటే 6 నెలలకురూ. 700 చొప్పున,, అడిగితే మరలా రూ. 700 కట్టవలసి వస్తుందని అంటున్నారు. అస్తికులను జల్దిలో కలిపితే మంచి జరుగుతుందనే దేశంతో ఆ భవనంలో అస్తికలను ఉంచుతుంటారు. ఇటీవల కొంతమంది అస్తికలు ఉంచితే, సంబంధిత వారికి తెలియకుండా అక్కడ ఉంచిన అస్థికలను తీసి పారేయడం ఎంతవరకు సమంజసం అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి జరగకుండా, ప్రభుత్వం వారు, పంచాయతీ వారు స్వాధీనం చేసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# తెనాలిలో రోడ్ల ఆక్రమణల పై పోలీసు కొరడా



తెనాలి, డిసెంబర్ 2, (లక్ష్యం న్యూస్, డెల్టా బ్యూరో) ఆక్రమణలతో నిండిన ఆంధ్రా ప్యారీస్ తెనాలి పై పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ అడ్డగోలుగా నిండిన ఆక్రమణలను తొలగించాలని, పౌరులకు ఇబ్బంది కలిగించవద్దని, గత నెలరోజుల నుండి, పోలీసులు చేస్తున్న హెచ్చరికలను, ఆక్రమణదారులు బేఖాతరు చేయడంతో, తెనాలి ట్రాఫిక్ ను గాడిలో పెట్టేందుకు, పట్టణ పోలీసులు ఆక్రమణలపై కొరడా ఝుళిపిస్తున్నారు. యుద్ధ రంగాన్ని తలపించే విధంగా ఉన్న ఆక్రమణలను మున్సిపల్ అధికారులు పోలీసులు సంయుక్తంగా తొలగిస్తున్నారు. పట్టణ సీఐలు ఎస్.సాంబశివరావు, రాములు నాయక్, మల్లికార్జున్ రావులు తమ సిబ్బందితో, పోక్లైనర్లను రప్పించి తొలగిస్తున్నారు. పోలీసులు చేపట్టిన ఈ చర్యల పట్ల, ఆక్రమణల బెడద తొలగిపోతున్నందుకు, పట్టణ వాసులు పోలీసులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉన్నది ఒకటే కుళాయి కనెక్షన్

-రికార్డుల్లో రెండు కుళాయి కనెక్షన్ లుగా నమోదు చేశారు.

- పైగా రెండు కుళాయి కనెక్షన్లకు పన్ను చెల్లించాలంటున్నారు.

- సమస్య పరిష్కరించాలనికమిషనర్ అలీం బాషాకు వినతి

మంగళగిరి డిసెంబర్ 02 ( లక్ష్యం న్యూస్)



తన నివాస గృహానికి సంబంధించిన తాగునీటి కుళాయి కనెక్షన్ సమస్యను పరిష్కరించాలని నగరంలోని కొత్తపేటకు చెందిన ఎండీ సలీమ్ మంగళవారం నగరపాలక సంస్థ కమిషనర్ అలీం బాషా కు వినతిపత్రం అందజేశారు. నగరంలోని కొత్తపేటలో ఉన్న తన నివాస గృహానికి వాస్తవానికి ఒకే ఒక్క తాగునీటి కుళాయి కనెక్షన్ (అసెస్ మెంట్ నెంబరు: 1023000642) ఉందని, కానీ నగరపాలక సంస్థ రికార్డుల్లో తనకు రెండు తాగునీటి కుళాయి కనెక్షన్లు ఉన్నట్లు తప్పుగా నమోదు చేశారని తెలిపారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ సమస్య ఉండటంతో తాగునీటి కుళాయి పన్ను కూడా చెల్లించుకోవడం లేదని తెలిపారు. అదనంగా నమోదైన కుళాయి కనెక్షన్ రద్దు చేసి వాస్తవంగా ఉన్న తాగునీటి కుళాయి కనెక్షన్ కు సంబంధించి బిల్లు చెల్లిస్తామని చెబుతుంటే సచివాలయ అధికారులు మాత్రం రెండు కుళాయి కనెక్షన్లకు సంబంధించిన బిల్లు చెల్లించాల్సిందేనని చెబుతున్నారని తెలిపారు. అదనంగా నమోదు చేసిన తాగునీటి కుళాయి కనెక్షన్ ను రద్దు చేయాలని సచివాలయం, నగరపాలక సంస్థ కార్యాలయం చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇటువంటి సమస్య నగరపాలక సంస్థ పరిధి లో మరి కొందరికి కూడా ఉన్నట్లు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. అదనపు తాగునీటి కుళాయి కనెక్షన్ రద్దు చేయకపోవడం కారణంగా ఇంటి పన్ను పేరు మార్చుకోవడం కూడా వీలుపడక ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. కావున ఇప్పటికైనా రికార్డుల్లో తప్పుగా నమోదైన అదనపు కుళాయి కనెక్షన్ ను రద్దు చేసి సమస్యను పరిష్కరించాలని కమిషనర్ అలీం బాషా ను కోరారు.

# ఉపాధిహామీ పథకానికి పనుల గుర్తింపు ప్రక్రియ పటిష్టంగా చేపట్టాలి.

## ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు.

**కర్లపాలెం డిసెంబర్ 2 లక్ష్యం న్యూస్.**

కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై జరిగిన ప్రత్యేకమైన గ్రామ సభలో పాల్గొని, ఉపాధి హామీ పథకం కింద రాబోవు ఆర్థిక సంవత్సరం 2026-2027 లకు పనుల గుర్తింపు ప్రక్రియ పటిష్టంగా చేపట్టాలి అని నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ సభ్యులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు.గ్రామ సభలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలు మరియు విధివిధానాల గురించి ఎ పి ఓ శ్యాం వివరించి, గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ , రైతుల సహకారంతో గుర్తించిన పనుల జాబితాను వివరించటంపై గ్రామస్తులతో పాటు ఎంపీటీసీ తాండ్ర సంతృప్తి వ్యక్త పరిచారు అన్నారు.

ఎంపిడిఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పని పథకం యొక్క జాబ్ కార్డు లను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాభివృద్ధికి సహకరించాలి అని కోరారు. గ్రామ సభ నిర్వహణ పై ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు కొంత అసహనాన్ని మరియు అసంతృప్తిని వ్యక్త పరిచారు. గ్రామ సభలు జరిగేటప్పుడు సరైన వసతులు కల్పించకుండా నామమాత్రంగా గ్రామ సభలు జరుపుతూ, అరకొర వసతులు కల్పించటం బాధాకరం అన్నారు. గ్రామ సభలకు వచ్చే రైతులు కూర్చోవడానికి కుర్చీలు చాలాకపోవడం, మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయకపోవటం, సభా సమయంలో ఆకస్మిక ఇబ్బందుల పరిష్కారం కోసం మెడికల్ కిట్స్ ప్రదర్శించకపోవటం మొదలగు కనీస సౌకర్యాలను కూడా విస్మరించి సభలు ఏర్పాటు మంచి పరిణామం కాదు అని తెలియ జేసి, అన్ని గ్రామాలలో భవిష్యత్తులో ఇలా జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామ స్థాయి అధికారులకు మరియు మండల అభివృద్ధి అధికారికి సూచించారు.కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ఎ పి ఓ శ్యాం, కార్యదర్శి షాహిన్ సుల్తాన్ బేగం, టీడీపీ యూనిట్ ఇంచార్జి మాడా శ్రీనివాసరావు, టీడీపీ గ్రామ పార్టీ ఇంచార్జ్ మునిపల్లి చిన్నా, జనసేన ఇంచార్జి గరిగంటి శ్రీనివాసరావు, సాయిని రాంబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ షాలిని తదితరులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న తాండ్ర సాంబశివరావు.

# భారతీయ జనతా పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడిగా పల్లపు శివయ్య నియామకం

**చిలకలూరిపేట డిసెంబర్ 2 లక్ష్యం న్యూస్**

రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సూచనలు మేరకు, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు రొ%శీ%గోల గోపి శ్రీనివాస్ ఆదేశానుసరం పల్నాడు జిల్లా అధ్యక్షులు ఏలూరు శశి కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన పల్నాడు జిల్లా ఓబీసీ అధ్యక్షుడిగా పల్లపు శివయ్య కు నరసరావుపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏలూరి శశి కుమార్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఏలూరి శశి కుమార్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి ముందుండి నడిపించి పార్టీ బలోపేతానికి చిలకలూరిపేట భారతీయ జనతా పార్టీ నాయకులు ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు నూతనంగా పదవి అందుకున్న పల్లపు శివయ్య పార్టీకి సేవ చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో నేషనల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వల్లెపు కృపారావు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కామినేని హనుమంతరావు,చిలకలూరిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సింగిరేసు పోలయ్య, మీడియా ఇంచార్జ్ రావికింది రామకృష్ణ, పట్టణ మైనార్టీ అధ్యక్షులు షేక్ సుభాని, కోట చంద్ర, బైరా హనుమంతరావు అంజన రెడ్డి నరసరావుపేట రూరల్ మండల ప్రెసిడెంట్ పొందుగల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# బహిరంగ చర్చకు నేను సిద్ధం - కాసు మహేష్ రెడ్డి



**నరసరావుపేట డిసెంబర్ 02 (లక్ష్యం న్యూస్)::**

పల్నాడు జిల్లా నరసరావుపేట లో కాసు మహేష్ రెడ్డి నివాసంలో వైసీపీ నేతలు మాజీ మంత్రి వర్యులు విడుదల రజిని, గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి,పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ నిన్న నాపైన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రమ్మారెడ్డి ఏవేవో విమర్శలు చేశారు నరసరావుపేటలో రెడ్డి ఎయిడెడ్ కాలేజీ స్థలాన్ని మా కుటుంబీకులు 60 ఏళ్ల క్రితం కొన్నారు ఆ కాలేజీలో అన్ని అనుమతులతోటి మేము కన్వెన్షన్ హాల్ కట్టి వ్యాపారం చేస్తున్నాం చదువు సంస్కారం లేకుండా బ్రమ్మారెడ్డి అలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం, కాసు కన్వెన్షన్ సెంటర్ పై బహిరంగ చర్చకు నేను సిద్ధం బహిరంగ చర్చకు నువ్ సిద్ధమేనా బ్రమ్మారెడ్డి మా ప్రభుత్వ హయాంలో పల్నాడులో అభివృద్ధి పనులు జరిగాయి నీతిగా ఉంటాననే నువ్ గుంటూరులో నీ కొడుకు పెళ్లి 10 కోట్లు ఖర్చు పెట్టి ఎలా చేశావు మా కుటుంబ చరిత్ర గురించి నరసరావుపేట టీడీపీ ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబుని అడిగి తెలుసుకోండి అని అన్నారు.మాజీమంత్రి విడదల రజిని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది వైసీపీ నేతలపై లేనిపోని గాలి పోగేసుకుని కేసులు పెట్టడమే రెడ్ బుక్ రాజ్యాంగం వెల్దుర్తి జంట హత్యల కేసులో పిన్నెల్లికి సంభంధం లేదు ఆయన టిడిపి నాయకులు కావాలని ఇరికిస్తున్నారు గుండ్లపాడు గ్రామ టీడీపీలో ఆధిపత్య పోరే జంట హత్యలు జరిగాయి ఇప్పుడు మమ్మల్ని వేధించిన వారిపై మా పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం కాసు కుటుంబం ఎలాంటిదో పల్నాడు ప్రజలందరికీ తెలుసు జగనన్న అధికారంలోకి వచ్చిన తరువాత అందరి సంగతి తెలుస్తాం.పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కాసు,పిన్నెల్లి లపై బ్రమ్మారెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిగా కండిస్తున్నాం వెల్దుర్తి జంట హత్యలు జరిగిన గంటలోపే స్వయంగా అప్పటి జిల్లా ఎస్పి స్పాట్ కి వెళ్లి ఆధిపత్య పోరే హత్యలకు కారణం అని మీడియా ముఖంగా చెప్పారు పిన్నెల్లి బ్రదర్స్ ని విగ్రహాల దొంగలు అనడం పూర్తిగా హాస్యాస్పదంగా ఉంది మా పార్టీ నేతలపై నిరాధార ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదు. పిన్నెల్లి రామకృష్ణా రెడ్డిపై ఇప్పటి వరకు ఒక్క కేసు అయినా నిరూపితం అయిందా అని ప్రశ్నించడం జరిగింది.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

## - రోడ్ సేఫ్టీ మీటింగులో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

**విశాఖపట్నం,లక్ష్యం ప్రతినిధి, డిసెంబర్ 02:**

విశాఖ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, హైవేలో జీబ్రా క్రాసింగ్ వద్ద సోలార్ బ్యాంకర్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ సమావేశ మందిరంలో నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చితో కలసి రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం విశాఖ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రుల వివరాలను, వారికి ప్రభుత్వం తరపున అందజేసిన వివరాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా గుర్తు తెలియని వాహనాల ద్వారా ప్రమాదానికి గురైన బాధితులకు అందుతున్న పరిహారం గురించి సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యల గూర్చి కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మేజర్ రోడ్లలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు, పాఠశాల, కళాశాలల పరిసర ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేయవలసిందిగా జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. రోడ్ల పై జీబ్రా మార్కింగ్, రోడ్డుకు ఇరువైపులా మార్కింగ్ లు ఏర్పాటు చేయాలన్నారు. పనిచేయని ట్రాఫిక్ సిగ్నల్స్ ను వెంటనే వినియోగంలోకి తీసుకురావాలన్నారు. అవసరమైన చోట బస్ షెల్టర్ల ఏర్పాటుతో పాటు భారీ వాహనాలు నిలిపేందుకు ట్రక్-బేలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫుట్ పాత్ లు ఆక్రమణలకు గురి కాకుండా ప్రజలు వినియోగించుకునేలా పోలీస్, జీవీఎంసీ అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాన కూడళ్లతో పాటు అవసరమైన చోట సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డు మధ్యలో ఉన్న చెట్ల వల్ల రోడ్లపై వాహనదారులకు లైటింగ్ ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. పోలీస్ కమిషనర్ పలు అంశాలపై సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి ఆర్.సి.హెచ్. శ్రీనివాస్ గత సమావేశంలో చర్చించిన అంశాలను చేపట్టిన పురోగతిని సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో పోలీసు, వైద్యారోగ్య శాఖ అధికారులు, జీవీఎంసీ అధికారులు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



## వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి, లాభసాటిగా

# మార్చేందుకు చర్యలు తీసుకోవాలి.

**- రైతన్న మీకోసం కార్యక్రమం విజయవంతం గా నిర్వహించాలి.**
**- వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**లక్ష్యం న్యూస్ అన్నమయ్య జిల్లా బ్యూరో**

వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి, లాభసాటిగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులకు ఆదేశించారు.మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ప్రైమరీ సెక్టార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, సిరి కల్చర్అధికారి, ఏపీఎమ్ఐపి పిడి, పశుసంవర్ధక శాఖ,మత్స్య శాఖ, సహకార శాఖ, మార్కెటింగ్, డి.ఆర్.డి.ఏ, మార్క్‌ఫెడ్ డిఎం, ప్రైమరీ సెక్టార్ల అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, విలేజ్ అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్ తో కలిసి సమీక్షా నిర్వహించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 271 రైతు సేవ కేంద్రాల్లో ఈ నెల 3న నిర్వహించే రైతన్న మీకోసం కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది పాల్గొని ఈ వర్క్ షాప్ లో రబీ, ఖరీఫ్ పంటల యాక్షన్ ప్లాన్ మరియు వివిధ రకాల అంశాలపై రైతులతో సలహాలు సూచనలు తీసుకొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు ఈ రైతుల ఆదాయం పెంపు లక్ష్యంతో ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, సాంకేతిక పద్ధతులు, ఆధునిక సాగు విధానాలు గ్రామ గ్రామానికీ చేరేలా అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇంటర్‌క్రాప్ సాగు, వివిధ పంటల సాగు, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రోత్సాహం ప్రకృతి వ్యవసాయం, ఖర్చుల తగ్గింపు ు లాభాల పెంపు వంటి అంశాలపై రైతులతో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో రైతుల %+ఞా% పెంపు ప్రధాన లక్ష్యంగా తీసుకొని మండల స్థాయి మరియు జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికలను సంబంధిత అధికారులు రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రతి మండలంలోని రైతు సేవ కేంద్రం లో ప్రత్యేక అవగాహనా వర్క్ షాప్ నిర్వహించాలని ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, అలాగే ప్రజాప్రతినిధులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, గ్రామ రైతులు ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయం చేపడుతున్న రైతులు ఈ అవగాహనా వర్క్ షాప్ లో పాల్గొని సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందాలని పిలుపునిచ్చారు. రైతులు ఆధునిక పద్ధతులను అనుసరించడం ద్వారా ఖర్చులు తగ్గించి, ఆదాయాన్ని పెంచుకునే అవకాశాల పై లోతుగా చర్చించి నివేదికలను తయారు చేసి ప్రభుత్వానికి పంపాలని తెలిపారు.జిల్లాలోని ప్రతి రైతు ఆర్థికంగా బలోపేతం కావడం ద్వారా వ్యవసాయ రంగం అభివృద్ధి చెందుతుందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ అన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి, రైతుల ఆదాయ పెంపు లక్ష్యాన్ని సాధించేందుకు అన్ని శాఖలు కృషి చేయాలని సూచించారు. అలాగే డి.ఆర్.డి.ఏ, ఏ.పి.ఎం.లు, పశు సంవర్ధక శాఖ అధికారులు సమన్వయం చేసుకొని గ్రామ స్థాయి లో ఆవులు, గేదెలు ఎవరికి కావాలో వారి నుండి దరఖాస్తులను స్వీకరించి బ్యాంకుల ద్వార రుణాలను అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని, జిల్లా లో పాల ఉత్పతి ని పెంచే దిశగా పని చేయాలని ఆదేశించారు. ఎ.పి.ఎం.ఐ.పి, మత్స్య శాఖ తదితర అధికారులు వారికీ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసే విధంగా పని చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా లోని ఎం.ఐ ట్యాంకుల ను నింపేందుకు రైతులలో అవగహన కల్పించి చెరువులకు నీరు అందించేందుకు సప్లై చానల్స్ వాగులు, వంకల ద్వారా చెరువులను నింపి భూగర్భ జలాలను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. శివ నారాయణ, ఉద్యాన శాఖ , సిరి కల్చర్,ఏపీఎమ్ఐపి ,పశుసంవర్ధక శాఖ,మత్స్య శాఖ, సహకార శాఖ, మార్కెటింగ్, %ణ=ణూ%, మార్క్‌ఫెడ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు



**వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న కలెక్టర్ నిశాంత్ కుమార్**

# శ్రీ దత్త జయంతి పోస్టర్ ను ఆవిష్కరించిన శాసనసభ్యులు పత్తిపాటి



**చిలకలూరిపేట డిసెంబర్ 2 లక్ష్యం న్యూస్**

సుబ్బయ్య తోట ప్రముఖ ఆధ్యాత్మిక సామాజిక సేవా సంస్థ శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం మరియు జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ దత్తసాయి సన్నిధి లో 4వ తారీఖు గురువారంశ్రీ దత్త జయంతి నీ పురస్కరించుకొని రూపొందించిన పోస్టర్ ను శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు చేతుల మీదుగా ట్రస్ట్ సభ్యులుపూసపాటి బాలాజీ ఆవిష్కరింప జేశారు,అనంతరం మున్సిపల్ చైర్మన్ రఫాని, కరెంట్ డిపార్ట్మెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఏడుకొండలు దత్తజయంతి కరపత్రాలను ఆవిష్కరించారు,శాసన సభ్యులు మాట్లాడుతూ త్రిమూర్తుల మూల స్వరూపం గురు రూపమైన అది గురువు దత్తాత్రేయ స్వామి పూజ అందరూ ఆచరించి గురు అనుగ్రహం పొందాలని కోరారు,ట్రస్ట్ నిర్వాహకులు పూసపాటి బాలాజీ మాట్లాడుతూ దత్తజయంతి నాల్గవ తారీఖు గురువారం రోజున ఉదయం నుంచి స్వామి వారికి అన్నభిషేకం,శ్రీగురుధత్త అనుగ్రహ పూజ,మధ్యానం 12 గంటలకు అన్న దాన కార్య క్రమము జరుగుతుందని తెలియ చేశారు,ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ చైర్మన్ కరిముల్లా, ఏడిఈ అశోక్ కుమార్, జె ఏ ఓ చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు

# లక్కిరెడ్డిపల్లి డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన నాగేంద్ర వరప్రసాద్బాబు



**డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరిస్తున్న నాగేంద్ర వరప్రసాద్ బాబు**

**లక్ష్యం న్యూస్ అన్నమయ్య జిల్లా బ్యూరో**

లక్కిరెడ్డిపల్లె డిప్యూటీ ఎంపీడీవో గా బి నాగేంద్ర వరప్రసాద్ బాబు సోమవారం బాధ్యతలు చేపట్టినట్లు ఎంపీడీవో రెడ్డయ్య మంగళవారం తెలియజేశారు. పెద్ద తిప్ప సముద్రం మండలం లో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తూ పదోన్నతి పై జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవోగా నాగేంద్ర వరప్రసాద్ బాబు లక్కిరెడ్డిపల్లి కు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని అనంతపురం,కుర్నూతుల, పందిళ్ళపల్లె గ్రామ సచివాలయాలను తనిఖీ నిర్వహించి, సచివాలయ సిబ్బంది పనితీరు పై ఆరా తీసినట్లు డిప్యూటీ ఎంపీడీవో నాగేంద్ర వరప్రసాద్ బాబు తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటూ సమయపాలన పాటించాలని సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,సచివాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న బోధన ద్వారా విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాలి

## - ఎండాడ జెడ్పీ, ఎంపీపీ పాఠశాలలను సందర్శించిన ::జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్టణం, లక్ష్యం ప్రతినిధి డిసెంబర్ 02 :**

వినూత్న బోధనా పద్ధతులను అవలంబించటం ద్వారా ఉత్తమ విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం ఎండాడలోని జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితులను గమనించారు. అక్కడి విద్యార్థులతో మమేకమయ్యారు. పలు అంశాలపై ముచ్చటిస్తూ కుశల ప్రశ్నలు వేశారు. వివిధ పాఠ్యాంశాల్లోని అంశాలపై ప్రశ్నలు అడిగారు. పుస్తకాలను, అందులోని చిత్రాలను చూపించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. వినూత్న రీతిలో ఆసక్తిరేకించే విధంగా పాఠ్యాంశాలను బోధించాలని, తార్కిక భావజాలం విద్యార్థుల్లో పెంపొందేలా బోధన సాగించాలని సూచించారు. పిల్లలు అడిగే అన్ని ప్రశ్నలకు స్నేహకూర్వక వాతావరణంలో సమాధానం ఇవ్వాలని, అప్పుడే వారిలో బిడియం పోతుందని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలోని ఇతర వసతులను, మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును పరిశీలించారు. వివిధ రికార్డులను తనిఖీ చేశారు. అక్కడున్న సమస్యలను, ఇతర అంశాలను ఉపాధ్యాయులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు.ఆయనతో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, బోధన, బోధనేతర సిబ్బంది ఉన్నారు.

# మార్గశిర పౌర్ణమి సందర్భంగా

## ఇసుక కొండపై ప్రత్యేక పూజలు



**విశాఖపట్నం, డిసెంబరు 02.(లక్ష్యం న్యూస్)**

విశాఖపట్నం నగరం లో పౌర్ణమి గుడిగా భక్తులతో పూజలు అందుకుంటున్న ఇసుకకొండ పై వేంచేసియున్న శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో తేది 04-12-2025 గురువారం మార్గశిర పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు, వ్రతాలు జరిపించడానికి ఆలయ ప్రధాన అర్చకులు పి.నరసింహ మూర్తి,కార్యనిర్వహణ అధికారి టి.రాజగోపాల్ రెడ్డి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీ స్వామి వారి ఆలయము తెల్లవారుజామున 2:00 గం.లకు తెరచి శ్రీ స్వామి వారికి ఆరాదనాది కార్యక్రమం ముగించిన తరువాత ఉదయం 4:00 గంటలకు ధ్వజస్తంభం పూజలు జరిపించి, అనంతరం ఉదయం 4:30 గం.ల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు మరియు సాయంత్రం 4:30 గం.ల నుండి 10:00 గం.ల వరకు భక్తులకు శ్రీ స్వామి వారి దర్శనం కల్పించబడును.

ధ్వజస్తంభం పూజ ఉదయం 4:00 గంటలకు - రుసుము 1,116/-

ప్రత్యేక సత్యనారాయణ స్వామి వారి వ్రతములు

ఉదయం 7:00 గంటలకు జరిగే వ్రతమునకు 1,116/- గాను,

ఉదయం 8:30 గంటలకు జరిగే వ్రతమునకు 516/- గాను,

ఉదయం 10:30 గంటలకు జరిగే వ్రతమునకు 1,116/- గాను టికెట్ ధర నిర్ణయించారు

శ్రీ స్వామి వారి ఆలయమునకు వచ్చు వాహనదారులకు విజ్ఞప్తి:

కేజిహెచ్ వైపు నుండి ఆలయమునకు వచ్చు వాహనమార్గం మూసివేయబడినది, కావున వాహనదారులందరూ పూర్ణమార్కెట్ దయరాం స్వీట్స్ షాపు వద్ద నూతనంగా నిర్మించినటువంటి ఘాట్ రోడ్ నుండి మాత్రమే శ్రీ స్వామివారి ఆలయమునకు విచ్చేసి స్వామివారిని దర్శించుకోవలసినదిగా విజ్ఞప్తి.

# సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాల్లో మరుగు దొడ్ల నిర్మాణం వేగవంతం చెయ్యాలి -జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి (కలెక్టరేట్ ) లక్ష్యం ప్రతినిధి డిసెంబర్ 02బీ**

జిల్లా లో అన్ని సాంఘిక, వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలు మరియు అంగన్వాడీ కేంద్రాల్లో మరుగు దొడ్ల నిర్మాణం వేగవంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ జిల్లా గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య%శీ% కార్యనిర్వాహక ఇంజనీర్ అనిల్ కుమార్ కు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జల జీవన్ మిషన్ పనులను సక్రమంగా అమలు చేయాలని, క్రమం తప్పకుండ తాగునీటి పరీక్షలు, ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్ తప్పనిసరిగా జరగాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య%శీ% కార్యనిర్వాహక ఇంజనీర్ జె. అనిల్ కుమార్, డీ ఈ ఏ. సావిత్రి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాల డీఈ లు, ఏ ఈ లు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా నాట్యమండలి కళాకారుని హత్య దుర్మార్గం

## - పెంచలయ్య కుటుంబాన్ని అన్ని విధాలా ప్రభుత్వం ఆదుకోవాలి - పెంచలయ్య హత్యను ఖండించిన ప్రజా నాట్యమండలి



నరసరావుపేట డిసెంబర్ 02 (లక్ష్యం న్యూస్)::

గంజాయి, డ్రగ్స్ సేవించడం వల్ల కలిగే అనర్థాలను విప్లవ గేయాల రూపంలో వివరిస్తూ నెల్లూరు జిల్లా రూరల్ నియోజకవర్గం ఆర్డిటి కాలనీలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలను, యువతను చైతన్య పరుస్తున్న ప్రజా నాట్య మండలి కళాకారుడు, సిపిఎం నాయకుడు కె.పెంచలయ్య హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి టి.పెద్దిరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు నరసరావుపేట ధర్నా చౌక్ వద్ద నిరసన తెలిపారు. పెద్దిరాజు మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ వ్యాపారులకు వ్యతిరేకంగా ప్రచారం చేసి తమ వ్యాపారాలకు నష్టం కలిగిస్తున్నారని గంజాయి విక్రయిస్తున్న మహిళ పెంచలయ్యను తన అనుచరులతో హత్య చేయించిందని మండిపడ్డారు. ప్రజా నాట్య మండలి నిరసనకు సంఘీభావం తెలిపిన సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ మాట్లాడుతూ గంజాయి విక్రయాలను అడ్డుకుంటే చంపుతారా అని ప్రశ్నించారు. గంజాయి, డ్రగ్స్ కు బానిసలు కావద్దని, చెడు వ్యసనాలకు గురై భవిష్యత్తు నాశనం చేసుకోరాదంటూ తన పాటలతో యువతను చైతన్య పరచడమే పెంచలయ్య చేసిన తప్పా అని ప్రశ్నించారు. 2026 నాటికి నక్సల్స్ రహిత భారతదేశంప్రకటిస్తామని చెబుతున్న బిజెపి లొంగిపోయిన నక్సల్స్ ను చంపేస్తున్నారని మండి పడ్డారు. నక్సల్స్ ను చంపి అటవీ ప్రాంత ఖనిజ సంపదను దోచుకోవడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు.గంజాయి, డ్రగ్స్ ను అరికట్టి పెంచలయ్య హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి జిల్లా కమిటీ సభ్యులు కొండా నాయక్, కొమ్ముల నాగేశ్వరరావు, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో పురోగతి కనిపించకపోతే సస్పెండ్ చేస్తా...

## సాగర్ నగర్-1 సచివాలయ సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఘాటు హెచ్చరిక

**విశాఖపట్టణం,లక్ష్యం ప్రతినిధి డిసెంబర్ 02 :**



నిర్దేశించిన లక్ష్యాల మేరకు వారం రోజుల్లో పురోగతి కనిపించకపోతే సస్పెండ్ చేయక తప్పదని సచివాలయ ఉద్యోగులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సాగర్ నగర్-1, 2 వార్డు సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన అక్కడ పరిస్థితులను గమనించారు. పలు రికార్డులను పరిశీలించారు. సచివాలయం-1లో ప్రభుత్వ లక్ష్యాల మేరకు తగిన విధంగా పురోగతి లేకపోవడాన్ని గమనించిన ఆయన అసంతృప్తి చెందారు. సిటిజన్ సర్వే, ఈ-కేవైసీ చేయటంలో బాగా వెనుకబడి ఉన్నారని, ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని నిలదీశారు. ఇంకా 400 మంది తాలూక ఈ-కేవైసీ పెండింగ్ ఉండటంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన వారం రోజుల సమయం ఇచ్చారు. ఈ వారం రోజుల్లో పురోగతి కనిపించకపోతే అత్యంత కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రికార్డుల నిర్వహణ, ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలపై అప్డేట్ గా ఉండాలని, ఎప్పటి పనే అప్పుడే పూర్తి చేసుకోవాలని సూచించారు. ఆయనతో పాటు సచివాలయాల జిల్లా కో-ఆర్డినేటర్ ఉషారాణి ఉన్నారు.అనంతరం అదే కాంపౌండ్ లో ఉన్న యూపీహెచ్సీని సందర్శించిన కలెక్టర్ అక్కడి పరిస్థితులను గమనించారు. అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో పలువురు సామాన్య ప్రజలతో మాట్లాడారు. రోజువారీ ఓపీ, సిబ్బంది హాజరు, ఇతర వివరాలపై అక్కడ అధికారులను ఆరా తీశారు. ప్రజలకు నాణ్యమైన రీతిలో మెరుగైన సేవలందించాలని ఈ సందర్భంగా సూచించారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO